

వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

బుధవారం 6, మే 2026 16 పేజీలు






## వ్యవసాయాన్ని లాభదాయకంగా మార్చే దిశగా

# ప్రభుత్వం కృషి

2లో

### రెవెన్యూ, గృహనిర్మాణశాఖల మంత్రి పొంగులేటి

### హనుమకొండ ఆర్ట్స్ కళాశాల మైదానంలో రాష్ట్రస్థాయి మెగా రైతు మేళా.. పాల్గొన్న మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యేలు..

హనుమకొండ బ్యూరో, ప్రభాత వార్త. రాష్ట్రంలోని రైతుల అభివృద్ధి, సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని, తమది రైతు పక్షపాతి ప్రభుత్వమని, అన్నదాతకు అండగా నిలిచే ప్రభుత్వమని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. మంగళ వారం హనుమకొండ జిల్లా సుబేదారి లోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల వేదికగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం లో భాగంగా మూడు రోజులపాటు జరిగే రాష్ట్రస్థాయి మెగా రైతు మేళాను రాష్ట్ర మంత్రులు కొండా సురేఖ, దనసరి అనసూయ సీతక్క, ఎంపీ డాక్టర్ కడియం కావ్య, మేయర్ గుండు సుధారాణి, పలువురు ఎమ్మెల్యేల సమక్షంలో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.



2లో

## 15లోగా పుష్కర పనులను

# పూర్తి చేయాలి..

### జయశంకర్ భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ

ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో : మే 15 వరకు సరస్వతి అంత్య పుష్కరాల పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐడిఓసి కార్యాల యంలో సరస్వతి అంత్య పుష్కరాల పనుల పురోగతిపై ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ తో కలిసి రెవెన్యూ, పోలీసు, అటవీ, రవాణా, వైద్య, ఇరిగేషన్, అగ్నిమాపక, విద్యుత్, మత్స్య, ఆర్టీసీ, మిషన్ భగీరథ, దేవాదాయ, పీఆర్, కె ఎం కె తదితర శాఖల అధికారులతో ఎస్పి సంకీర్త్ తో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు.



## చివరి గింజ కొనే వరకు

# వదిలిపెట్టేది లేదు

11లో

### నర్సంపేట మార్కెట్‌ను సందర్శించిన మంత్రి కేటీఆర్

మొక్కజొన్న రైతులు పండించిన పంటను చివరి గింజ కొనేంత వరకు ప్రభుత్వాన్ని వదిలేది లేదని గల్లపట్టి కొనేంత వరకు విడిచిపెట్టమని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ ఆరోపించారు. మంగళవారం పట్టణంలోని వ్యవసాయ మార్కెట్‌లో కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా పలువురు రైతులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా రైతులు తమ కష్టాలను కేటీఆర్‌తో చెప్పుకున్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి ప్రభుత్వం మొద్దు నిద్రలో ఉందని రైతుల సంక్షేమాన్ని గాలికి వదిలి పంట కొనుగోలు విషయంలో తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. నర్సంపేట మార్కెట్‌లో కనీస సౌకర్యాలు లేవని అధికారుల మధ్య సమన్వయం కొరవడిందన్నారు.

నర్సంపేట, మే 5, ప్రభాతవార్త

ఇప్పటి వరకు మార్కెట్‌లో 600మంది రైతులకు టోకెన్లు ఇస్తే కనీసం 200 వందల మంది వద్ద కొనుగోలు చేయకపోవడం అధికారుల అసమర్థతకు అద్దం పడుతుందన్నారు. బార్దన్, సుతిల్, కాంటాలు వేసుకోవడం ఇలా ఎన్నో ఇబ్బందులు రైతులు ఎదుర్కొంటున్నారని కనీసం మార్కెట్‌లో మంచినీటి సౌకర్యం లేదని అన్నారు. వరంగల్‌లో నాలుగేండ్ల క్రితం రైతు డిక్లరేషన్ సభ పెట్టి రాహుల్‌గాంధీని తీసుకొచ్చిన రేవంత్‌రెడ్డి అధికారం చేపట్టాక రైతులకు కనీస సౌకర్యాలు కల్పించడంలో విఫలం అయ్యారన్నారు. ఏక కాలంలో రెండు లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి సాగ తీస్తున్నాడన్నారు. రైతు భరోసా ఇవ్వడంలో పూర్తిగా విఫలం అయ్యాడన్నారు. అన్ని పంటలకు బోనస్ ఇస్తామని చెప్పి మోసం చేశాడన్నారు.

# ఇది రైతు పక్షపాతి ప్రభుత్వం

### అన్నదాతకు అండగా నిలిచే ప్రభుత్వం

### రెవెన్యూ, గృహనిర్మాణ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, హనుమకొండ ఆర్ట్స్ కళాశాల మైదానంలో రాష్ట్రస్థాయి మెగా రైతు మేళా

### పాల్గొన్న మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యేలు..

**హనుమకొండ బ్యూరో, ప్రభాత వార్త.** రాష్ట్రంలోని రైతుల అభివృద్ధి, సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని, తమది రైతు పక్షపాతి ప్రభుత్వమని,అన్నదాతకు అండగా నిలిచే ప్రభుత్వమని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా సుబేదారిలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల వేదికగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మూడు రోజులపాటు జరిగే రాష్ట్రస్థాయి మెగా రైతు మేళాను రాష్ట్ర మంత్రులు కొండా సురేఖ, దనసరి అనసూయ సీతక్క, ఎంపీ డాక్టర్ కడియం కావ్య, మేయర్ గుండు సుధారాణి, పలువురు ఎమ్మెల్యేల సమక్షంలో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయి మెగా రైతు మేళాలో రైతులను ఉద్దేశించి రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ మంత్రి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి మెగా రైతు మేళా సందర్భంగా రైతులను ఉద్దేశించి రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌చార్జ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా తీసుకుని సమగ్ర చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. మూడు రోజులపాటు నిర్వహిస్తున్న ఈ మెగా రైతు మేళాకు భారీగా తరలివచ్చిన రైతులకు మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. రైతులకు అవసరమైన ఆధునిక వ్యవసాయ యంత్రాలు, పరికరాలను సబ్సిడీపై అందజేస్తూ వ్యవసాయాన్ని లాభదాయకంగా మార్చే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటూ రూ.2 లక్షల పంట రుణమాఫీ, సన్న వడ్లకు మద్దతు ధరతో పాటు రూ.500 బోనస్, ఎకరాకు రూ.12,000 రైతు భరోసా వంటి పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. ఇప్పటివరకు 25 లక్షల మంది రైతన్నలకు 21 వేల కోట్లకుపైగా రైతులకు ప్రభుత్వం రుణమాఫీ సహాయాన్ని అందించి అండగా నిలిచినట్లు పేర్కొన్నారు. దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న భూ సమస్యల పరిష్కారానికి "భూభారతి" వంటి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. "ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక"లో భాగంగా ప్రభుత్వం ప్రజల మధ్యకే వెళ్లి, గ్రామాలు, వార్డుల స్థాయిలో సమస్యలను గుర్తించి పరిష్కరిస్తోందన్నారు. అదే కార్యక్రమంలో భాగంగా రైతు వారోత్సవాలు, మెగా రైతు మేళాలు నిర్వహిస్తూ రైతులకు నూతన సాంకేతికతను పరిచయం చేస్తున్నామని పేర్కొన్నారు. రైతుల దీవెనలతో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తోందని, ఆర్థిక సవాళ్లు ఉన్నప్పటికీ ఇప్పటివరకు లక్షలాది మంది రైతులకు భారీ స్థాయిలో రుణమాఫీ చేసి అండగా నిలిచినట్లు మంత్రి తెలిపారు. రైతును రాజుగా నిలబెట్టే దిశగా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని అన్నారు. దేశంలోనే అత్యధికంగా వరి ఉత్పత్తి చేస్తున్న రాష్ట్రంగా తెలంగాణ ఎదగడానికి ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు సంక్షేమ కార్యక్రమాలే కారణమని చెప్పారు. రైతులు పండించిన ప్రతి గింజకు గిట్టుబాటు ధర లభించేలా ప్రభుత్వం చిత్తశుద్ధితో ధాన్యం కొనుగోలు చేస్తోందన్నారు. ఇటీవల జరిగిన క్యాబినెట్ సమావేశంలో కూడా రైతుల సమస్యలపై విస్తృతంగా చర్చించి, వాటి పరిష్కారానికి నిర్ణయాలు తీసుకున్నామని తెలిపారు. ధాన్యం కొనుగోలుపై ఎలాంటి ఆందోళన అవసరం లేదని, ప్రభుత్వం రైతుల వెంటే నిలుస్తుందని భరోసా ఇచ్చారు. "రైతు బలంగా ఉంటేనే రాష్ట్రం బలపడుతుంది. రైతు ఆనందం - ప్రభుత్వ ఆనందం" అని మంత్రి పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా రైతులకు అవసరమైన అన్ని విధాల సహాయం అందిస్తూ, వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అత్యంత ప్రాధాన్యతనిస్తుందన్నారు. ఆనాడు ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి రైతుల సంక్షేమానికి, ప్రాజెక్టుల గురించి కృషి చేశారని, నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు సంక్షేమం కోసం కృషి చేస్తున్నారని అన్నారు. గతేడాది అత్యధిక వరి పండిన రాష్ట్రంగా మన రాష్ట్రం నిలిచిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సన్న వడ్లకు బోనస్ ఇస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తోందన్నారు. రైతు సంక్షేమం కోసం క్యాబినెట్లో విస్తృత చర్చ జరిగిందన్నారు. పంటల సాగులో రైతులు తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి సాధించాలని రైతులకు సూచించారు. భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు. నిరుపేదలు బాగుపడాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలోని దేవాలయాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని వర్గాలకు న్యాయం జరిగే విధంగా పరిపాలన చేస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క మాట్లాడుతూ రైతుల అభివృద్ధి సంక్షేమం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరితపిస్తున్నారని అన్నారు. రైతుల సంక్షేమమే ధ్యేయంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. రైతులకు వరంగల్ వేదికగా మూడు రోజులపాటు రాష్ట్రస్థాయి మెగా రైతు మేళాను నిర్వహిస్తున్నారని అన్నారు. నాడు ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రిగా ఉన్న వైయస్ రాజశేఖర్ రెడ్డి ఏకకాలంలో రుణమాఫీ చేశారని, ఇప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏకకాలంలో రుణమాఫీ చేశారని అన్నారు. వరి పండించిన రైతులకు బోనస్ గా 500 రూపాయలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందిస్తున్నారని అన్నారు. రైతులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవసాయంలో ప్రోత్సహిస్తున్నారని అన్నారు. సబ్సిడీపై వ్యవసాయ యంత్రాలను పంపిణీ చేస్తున్నారని పేర్కొన్నారు. రైతులు వ్యవసాయం చేస్తేనే కాదు రైతులు సంతోషంగా ఉండే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని అన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటును ధరను కల్పించి ప్రతి గింజను కొనుగోలు చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు రాజ్య ప్రభుత్వమని అన్నారు. రైతులకు ఆధునిక వ్యవసాయాన్ని చేసుకునే విధంగా సబ్సిడీ యంత్రాలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. స్టాల్స్ లో ఏర్పాటు చేసిన వ్యవసాయ యంత్రాలు, పనిముట్లు, వ్యవసాయ సంబంధిత అంశాల గురించి రైతులు తెలుసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ రైతు సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని అన్నారు. రైతు రుణమాఫీ చేయడం గొప్ప విషయం అన్నారు. రైతు భరోసా, రైతు బీమా పథకాలను అందిస్తున్నారని అన్నారు. వ్యవసాయ పనిముట్లకు 50 సబ్సిడీ ఇస్తున్నారని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా వస్తున్న మార్పులతో ఆధునిక పంటల సాగు విధానం గురించి రైతులు తెలుసుకోవాలని, అదేవిధంగా పంటల మార్పిడి చేసుకోవాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అండగా ఉంటూ చేయూతగా నిలుస్తుందన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్రమోహన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మూడు రోజులపాటు ఈ మెగా రైతు మేళాను నిర్వహిస్తుందని తెలిపారు. భూసార పరీక్షలు, ఇతర రైతు సంబంధిత అంశాలను తెలియజేశారు. ఈ సమావేశంలో భూసార పరీక్షలు నిర్వహించుకున్న ఐదుగురు రైతులకు పత్రాలను మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కొండా సురేఖ, ధనసరి అనసూయ సీతక్క, తదితరుల చేతుల మీదుగా అందజేశారు. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సభాధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో స్టేషన్ ఘన్పూర్, పరకాల, వర్ధన్నపేట ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, రేవూరి ప్రకాశ్ రెడ్డి, కే ఆర్ నాగరాజు, గండ్ర సత్యనారాయణ రావు, గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, రాష్ట్ర ఉద్యాన శాఖ డైరెక్టర్ షేక్ యాస్మిన్ భాషా, హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు చాహత్ బాజ్ పాయి, డాక్టర్ సత్య శారద, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజిత్ ఖాన్, స్థానిక కార్పొరేటర్ ఏనుగుల మానసరాంప్రసాద్, ప్రజాప్రతినిధులు, మార్కెట్ కమిటీ చైర్మన్లు, వివిధ శాఖల జిల్లా అధికారులు, అధికారులు, ఉమ్మడి వరంగల్ జిల్లాకు సంబంధించిన రైతులు తదితరులు పాల్గొన్నారు. ఘనంగా స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్, అధికారులు రాష్ట్రస్థాయి మెగా రైతు మేళా నిర్వహిస్తున్న హనుమకొండ లోని ఆర్ట్స్ కళాశాల మైదానం వద్దకు చేరుకున్న రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, రాష్ట్ర పర్యావరణ అటవీ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ఎంపీ ఎమ్మెల్యేలకు అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. మెగా రైతు మేళా ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యేలకు పుష్పగుచ్ఛాలు అందించి ఘనంగా స్వాగతం పలికారు. స్వాగతం పలికిన వారిలో రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషనర్ సురేంద్రమోహన్, రాష్ట్ర ఉద్యాన శాఖ డైరెక్టర్ షేక్ యాస్మిన్ భాషా, హాకా మేనేజింగ్ డైరెక్టర్ చంద్రశేఖర్ రెడ్డి, హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు చాహత్ బాజ్ పాయి, డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్లు రవి, సంధ్యారాణి, జిల్లా వ్యవసాయ అధికారులు రవీందర్ సింగ్, రాజమణి, ఉద్యాన శాఖ అధికారి అనసూయ, తదితరులు ఉన్నారు. స్టాల్స్ ను పరిశీలించిన మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కొండా సురేఖ, ఎంపీ కావ్య, ఎమ్మెల్యేలు హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి మెగా రైతు మేళాలో వ్యవసాయ, అనుబంధ రంగాలకు సంబంధించిన దాదాపు 150 స్టాల్స్ ఏర్పాటు చేశారు. ఈ స్టాల్స్‌ను రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కొండా సురేఖ, ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యేలు తదితరులు సందర్శించి పరిశీలించారు. స్టాల్స్‌లో ప్రదర్శించిన ఆధునిక వ్యవసాయ పద్ధతులు, యంత్ర పరికరాలపై అధికారులు వివరాలు అందించారు. రైతులు స్టాల్స్‌ను ఆసక్తిగా సందర్శిస్తూ, కొత్త సాంకేతికతలు, పథకాలపై సమాచారం తెలుసుకుంటూ ఆకర్షితులయ్యారు.





## 15లోగా పుష్కర పనులను పూర్తి చేయాలి..

### జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో :** మే 15 వరకు సరస్వతి అంత్య పుష్కరాల పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో సరస్వతి అంత్య పుష్కరాల పనుల పురోగతిపై ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ తో కలిసి రెవెన్యూ, పోలీసు, అటవీ, రవాణా, వైద్య, ఇరిగేషన్, అగ్నిమాపక, విద్యుత్, మత్స్య, ఆర్టీసీ, మిషన్ భగీరథ, దేవాదాయ, పీఆర్, కె ఎం కె తదితర శాఖల అధికారులతో ఎస్పి సంకీర్త్ తో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శాఖల వారిగా చేపట్టిన పనులు పురోగతిని అధికారులను అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తులకు చలువ పందిళ్లు, బట్టలు మార్చు గదులు, దివ్యాన్ గుల కొరకు బ్యాటరీ ఆపరేటెడ్ వాహనాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. హెలిప్యాడ్ నుండి సరస్వతి ఘాట్ వరకు బారి కేడింగ్ ఏర్పాటు చేయాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. రహదారుల్లో గుంతలు లేకుండా మరమ్మతులు చేపట్టాలని సూచించారు. పోలీస్, ఆర్అండ్బి అధికారులు సంయుక్తంగా పరిశీలించి రహదారుల మరమ్మతులు చేపట్టాలని అన్నారు. నదిలోకి వెళ్ళడానికి తాత్కాలిక రహదారి నిర్మాణంతో పాటు క్వయర్ మాట్స్ వేయాలని పీఆర్ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని అలాగే సురక్షిత మంచినీరు సరఫరా చేయాలని మిషన్ భగీరథ అధికారు లను ఆదేశించారు. సిబ్బందికి వసతి సౌకర్యం కల్పనకు ప్రణాళిక తయారు చేయాలని ఆదేశించారు. వ్యర్ధాలు తరలిం పుకు ట్రాక్టర్లు, బ్లీచింగ్ అందుబాటులో ఉంచాలని డిపిఓకు సూచించారు. బస్ స్టాండ్ వద్ద విద్యుత్, ప్రయాణికుల కొరకు షెడ్స్ ఏర్పాటు చేయాలని ఆర్టీసీ అధికారు లకు సూచించారు. హారతి, తెప్పోత్సవం కార్యక్రమాలు నిర్వహణకు ఏర్పాట్లు చేయాలని దేవాదాయ అధికారులకు సూచించారు. ఆహ్వాన పత్రికలు తయారు చేయాలని, దేవాలయాన్ని అందంగా విద్యుద్దీకరణ చేయాలని ఆదేశించారు. రెస్క్యూ టీములు ఏర్పాటు చేయాలని తెలిపా రు. మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, అటవీశాఖ అధికారి నవీన్ రెడ్డి, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మీ, రవాణా అధికారి సంధాని, వైద్య శాఖ అధికారి డా మధుసూదన్, ఇరిగేషన్ ఈఈ తిరుపతి రావు, అగ్నిమాపక అధికారి సతీష్ కుమార్, డిపిఓ శ్రీలత, ఆర్టీసీ డిఎం ఇందు, ఆర్ అండ్ బి ఈఈ రమేష్, మిషన్ భగీరథ ఈఈ శ్వేత, పీఆర్ ఈఈ వెంకటేశ్వర్లు, మత్సశాఖ అధికారి విజయ్ కుమార్, దేవస్థానం ఈఓ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ సిబ్బంది యోగక్షేమాలు అడిగి తెలుసుకున్న సర్పంచ్ జగదీశ్వర్ రెడ్డి

**కాటారం, మే 5, ప్రభాతవార్త** తమ సిబ్బంది సంక్షేమమే ప్రథమ కర్తవ్యమని చిదినేపల్లి సర్పంచ్ బాల్నే జగదీశ్వర్ రెడ్డి చాటుకున్నారు. మంగళవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లాకేంద్రంలోని 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని ఆయన సందర్శించారు. గ్రామ పంచాయతీలో పని చేస్తున్న సిబ్బంది మాదరి సుస్మితస్వామి దంపతులకు కుమారుడు జన్మించిన విషయం తెలుసుకున్న సర్పంచ్, నేరుగా ఆసుపత్రికి వెళ్లి వారిని పరామర్శించారు. ఈ సందర్భంగా శిశువుకు, బాలింతకు అభినందనలు తెలిపి శుభాకాంక్షలు అందజేశారు. స్వతహాగా వైద్యుడైన సర్పంచ్ జగదీశ్వర్ రెడ్డి.. శిశువు ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను, తల్లీబిడ్డలకు అవసరమైన వైద్య సూచనలను, సలహాలను వారికి వివరించారు. అనంతరం ఆసుపత్రిలో వారికి అందుతున్న వైద్య సేవల గురించి ఆరా తీశారు.



## అంబటిపల్లి శివారులో పేకాట శిబిరంపై పోలీసుల మెరుపు దాడి...

### ఆరుగురు జూదగాళ్ల అరెస్ట్, రూ. 33,470 నగదు స్వాధీనం...

## అక్రమ కార్యకలాపాలపై ఉక్కుపాదం...



మహదేవపూర్, మే 5, ప్రభాతవా

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో అక్రమ కార్యకలాపాలపై పోలీసులు నిఘా పెంచారు. జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఆదేశాల మేరకు కొనసాగుతున్న ప్రత్యేక తనిఖీల్లో భాగంగా, మంగళవారం సాయంత్రం మహదేవ్‌పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అంబటిపల్లి గ్రామ శివారులో నిర్వహిస్తున్న ఒక పేకాట శిబిరంపై సిసిఎస్ పోలీసులు ఆకస్మిక దాడి చేశారు. నమ్మదగిన సమాచారం మేరకు సీసీఎస్ సీఐ రమేష్ తన బృందంతో కలిసి అంబటిపల్లి శివారులోని నిర్మానుష్య ప్రాంతంలో ఏర్పాటు చేసిన జూద కేంద్రాన్ని చుట్టుముట్టారు. పోలీసుల రాకను గమనించిన జూదగాళ్లు తప్పించుకునే ప్రయత్నం చేసినప్పటికీ, అప్రమత్తమైన సిబ్బంది ఆరుగురు వ్యక్తులను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. నిందితుల నుంచి రూ. 33,470 నగదుతో పాటు, వారి వద్ద ఉన్న 6 మొబైల్ ఫోన్లు, 7 మోటార్ సైకిళ్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన నిందితులను, స్వాధీనం చేసుకున్న వస్తువులను తదుపరి చట్టపరమైన చర్యల కోసం మహదేవ్‌పూర్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓకు అప్పగించినట్లు సీఐ తెలిపారు. జిల్లాలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే పేకాట శిబిరాలు, జూదం వంటి అక్రమ కార్యకలాపాలపై కఠిన చర్యలు కొనసాగుతాయని పోలీసులు ఈ సందర్భంగా హెచ్చరించారు. ఎవరైనా చట్టవిరుద్ధమైన పనులకు పాల్పడితే ఉపేక్షించేది లేదని, అటువంటి వారిపై కఠినమైన సెక్షన్ల కింద కేసులు నమోదు చేస్తామని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ స్పష్టం చేశారు.

## ఆయిల్ ఫామ్ సాగుపై రైతులకు అవగాహన



నర్సంపేట, మే 5, ప్రభాతవార్త

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా రైతు వారోత్సవము రెండవ రోజును పురస్కరించుకొని ఆయిల్ ఫామ్ సాగు విస్తీర్ణం పెంపు, ప్రత్యామ్నాయ పంటల సాగు పైన నర్సంపేట నియోజకవర్గ స్థాయిలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ శాస్త్రవేత్త, మృతిక శాస్త్ర విభాగం డాక్టర్ సిహెచ్ రాములు మాట్లాడుతూ రైతులకి నేల యాజమాన్యం, ఎరువుల యాజమాన్యం గురించి అవగాహన కల్పించారు. అదేవిధంగా జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ శాఖ అధికారి, శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ సాగు వివరాలు ,వేయడం వలన రైతులకు చాలా లాభాలు జరుగుతాయని పంట ఒకసారి నాటుతే 30 సంవత్సరాలు వరకు దిగుబడి వస్తుందన్నారు. ఈ పంటపై ప్రభుత్వం అందించే ప్రోత్సాహకాలు సబ్సిడీల పైన రైతులకు వివరించారు. అదేవిధంగా నర్సంపేట మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం లక్ష్మిరామానంద్ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ రైతులు లాభదాయకమైన పంటలు వేసుకోవాలన్నారు. ఆయిల్ పామ్ సాగు చేయడం వలన రైతులు ఆర్థికంగా నిలబడతారన్నారు. వరంగల్ జిల్లా అడిషనల్ కలెక్టర్( లోకల్ బాడీస్) , గణేష్ మాట్లాడుతూ ఉద్యాన పంటలు వేయడం ద్వారా రైతులకు లాభం చేకూరుతుందనీ, రైతులందరూ కూడా మట్టి పరీక్షలు చేపించుకోవాలని, అదేవిధంగా మార్కెటింగ్ ఉన్న పంటలను పండించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో“ఆత్మ వరంగల్ జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ విజయనిర్మల, జెడి పశుసంవర్ధక శాఖ బాలకృష్ణ, నర్సంపేట వ్యవసాయ సహాయ సంచాలకులు శ్రీనివాస్, ఏఎంసీ వైస్ చైర్మన్ నర్సంపేట శాఖమూరి హరిబాబు, ఆత్మ నర్సంపేట డివిజన్ కమిటీ చైర్మన్ ఎడ్ల బిక్షం రెడ్డి, నర్సంపేట డివిజన్ లో ఉన్న ఉద్యాన శాఖ అధికారులు , విస్తరణ అధికారులు, అన్ని మండలాల మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, 300 రైతులు పాల్గొన్నారు.

## తిమ్మంపేటలో హనుమాన్ భక్తుల జెండా పండుగ

దుగ్గొండి, మే 5, ప్రభాతవార్త



మండలంలోని తిమ్మంపేట గ్రామంలో హనుమాన్ భక్తులు జెండా పండుగను ఘనంగా నిర్వహించారు. మంగళవారం భక్తులు జెండా పట్టుకొని లక్ష్మినర్సింహస్వామి దేవాలయంలో పూజలు చేసి జెండాను చేతపట్టుకొని వీదులు తిరుగుకుంటూ భక్తులు భజనలతో సంకీర్తనలు ఆలపించుకుంటూ తిరిగారు. అనంతరం పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో రడం రాజేందర్, భూమ సదయ్య, స్వామి, ఓంకార్‌రెడ్డి, మేక రాజయ్య, బైరి రఘు, పెండ్యాల సాంబయ్య, గిన్నె స్వామి, భూమ అజయ్, బూర శ్రీను, హనుమాండ్ల దినేష్‌రెడ్డి, బాషబోయిన పెద్ద రాజు, బాషబోయిన సంపత్, నల్లగొండ రాజు, దండు శివ, దండు రవీందర్, ఎడబోయిన రాజు, కుమ్మరికుంట్ల అన్విత్, కాటం శ్రీధర్, గొల్లెన గణేష్, గొల్లెన రాజు, తడుక సందీప్, కల్వచర్ల రాము, పోషాల అఖిల్, బూరగాని శ్రీకాంత్, బూరగాని శ్రీధర్, కోమాండ్ల సిద్దు, కొలిపాక సాయితేజ, శంకర్, శ్రీనివాస్‌రెడ్డి, కోరం చంద్రమోహన్‌రెడ్డి, నితీష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంగ్రామ సదస్సును విజయవంతం చేయాలి



దుగ్గొండి, మే 5, ప్రభాతవార్త

రైతు సంగ్రామ సదస్సును విజయవంతం చేయాలని జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, నర్సంపేట మాజీ మార్కెట కమిటి చైర్మన్ పొన్నం మొగిళి అన్నారు. మండలంలోని గిర్నిబావిలో మంగళవారం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతు సంఘాల సదస్సు పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ నిర్వహించే సిఎస్ఆర్ గార్డెన్ సర్కిల్ హంటర్‌రోడ్డులో రైతు సంఘాల సదస్సుకు అధిక సంఖ్యలో తరలిరావాలన్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కల్వకుంట్ల తారక రామారావు హాజరవుతారన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సుకినె రాజేశ్వర్‌రావు, మాజీ ఎంపిపి కాట్ల కోమల్ల భద్రయ్య, శంకేషి కమలాకర్, కంచరుకంట్ల శ్రీనివాస్‌రెడ్డి, పెండ్యాల రాజు, గుండెకారి రంగారావు, రవీందర్‌నాయక్, ఆరెల్లి వీరేషం, చంద్రశేఖర్, మల్లారెడ్డి, రఘు, సంజీవరెడ్డి, గుండెకారి రవికుమార్, సింగతి రాజన్న, వెంకటేశ్వర్లు, లాండె రమేష్, మోహన్‌రెడ్డి, తిరుపతియాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన కౌన్సిలర్

నర్సంపేట, మే 5, ప్రభాతవార్త

పట్టణంలోని 16వ వార్డు పరిధిలోని నాగుర్లపల్లి గ్రామంలో మెప్మా ప్రియదర్శిని స్వయం సహాయక సంఘం(ఎస్‌హెచ్‌జీ) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కౌన్సిలర్ బానోతు నవీన్‌నాయక్ మంగళవారం ప్రారంభించారు. కౌన్సిలర్ మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోకుండా, ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



ధాన్యం సేకరణ ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తూకం, రవాణా సౌకర్యాలను పర్యవేక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌హెచ్‌జీ సీఏ బొల్లం కేదారి, అధ్యక్షురాలు సాదుల భాగ్యలక్ష్మి, కమిటీ సభ్యులు ముప్పారపు మానస, బుర్రి అనూష, జవ్వాజి సౌజన్య, బుర్రి సౌజన్య, మెప్మా అధికారులు, ప్రియదర్శిని సంఘం సభ్యులు, స్థానిక రైతులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## రోడ్డు ప్రమాదంలో మత్స్యకారుడు మృతి

వర్ధన్నపేట/మే 05 ప్రభాత వా



గుర్తు తెలియని వాహనం ఢీకొన్న ప్రమాదంలో ఒక మత్స్యకారుడు మృతి చెందిన సంఘటన ఇల్లంద శివారు లో చోటు చేసుకుంది. వర్ధన్నపేట ఎస్సై సాయిబాబు తెలిపిన వివరాల ప్రకారం.. వర్ధన్నపేట ఫిరంగి గడ్డకు చెందిన మట్టపల్లి సుధాకర్ (45) ఈరోజు ఉదయం 5 గంటలకు తన బైక్ టిఙ 36 7098 పై ఇల్లంద గ్రామానికి వెళ్తుండగా, లక్ష్మీ గార్డెన్స్ సమీపంలో ఒక వాహనం ఢీకొట్టింది. తీవ్ర గాయాలైన సుధాకర్ ఘటనా స్థలంలోనే మృతి చెందారు. మృతుడి కుమారుడు అరవింద్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## జిల్లా టాపర్ కావ్యశ్రీని సన్మానించిన ఎస్ఐ



దుగ్గొండి, మే 5, ప్రభాతవార్త

ఇటీవల వెలువడిన పదవ తరగతి పరీక్షలలో ఉత్తీర్ణత సాధించి వరంగల్ జిల్లా టాపర్‌గా నిలిచిన మల్లంపల్లి గ్రామ పంచాయతీ మాజీ ఉప సర్పంచ్ తడుక కొమురయ్య సువర్ణ మనవరాలు జనగాం కావ్యశ్రీ ఘన సన్మానించారు. దుగ్గొండి మండలంలోని మల్లంపల్లి హైస్కూల్ విద్యార్థినీ కావ్యశ్రీని అదే గ్రామానికి చెందిన ప్రస్తుతం నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ డ్యాం ఎస్సైగా విధులు నిర్వర్తిస్తున్న బూర రఘుబాబు గౌడ్ మంగళవారం శాలువాతో ఘనంగా సన్మానించారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్ పట్ల ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాక్షించారు.ఈ సందర్భంగా ఎస్సై బూర రఘుబాబు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అర్హత గల ఉపాధ్యాయులతో నాణ్యమైన విద్య అందుతుందన్నారు. తను కూడా ఇదే ప్రభుత్వ పాఠశాలలో ఉత్తీర్ణత సాధించి నేడు ఈ స్థాయిలో ఉన్నానని పూర్వ విద్యార్థి జ్ఞాపకాలను గుర్తుకుచేశారు. పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలను అధిగమించాలని ఈ సందర్భంగా ఎస్సై రఘుబాబు గౌడ్ జిల్లా టాపర్ జనగాం కావ్యశ్రీకి సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ తాలూకా కొమురయ్య సువర్ణ పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

### శంకర్‌గౌడ్ కుటుంబానికి గద్వాల ఎమ్మెల్యే ఆర్థిక సహాయం

నర్సంపేట, మే 5, ప్రభాతవార్త

ఆర్టీసి డ్రైవర్ శంకర్‌గౌడ్ ఆత్మహత్య చేసుకున్న నేపథ్యంలో గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి రూ.1లక్ష ఆర్థిక సహాయాన్ని చెక్కు రూపంలో మంగళవారం ముత్తోజిపేటలో మృతుని కుటుంబ సభ్యులకు జేఏసి నాయకుల ద్వారా అందించారు. శంకర్‌గౌడ్ మృతిచెందిన రోజు ఆయన ప్రార్థీవ దేహానికి సంతాపం తెలిపిన సందర్భంలో ఇచ్చిన హామిని నిలబెట్టుకోవడం కోసం ఆయన ఈ ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసి జేఏసి నాయకులు జే.పరమేశ్వరయ్య, కే.శ్రీధర్‌రావు, కే. భాస్కర్, ఈ.గిరిరాజు, కే.రంగన్న, లడె శ్రీకాంత్ పాల్గొన్నారు.



## వేడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు పాటించాలి

దుగ్గొండి, మే 5, ప్రభాతవార్త

వేసవిలో వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు పాటించాలని ప్రాథమిక వైద్యాధికారి కిరణ్‌రాజ్ అన్నారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఆశా కార్యకర్తలకు సమావేశం జరిగింది. ఈ వేసవిలో ఉదయం 10గంటల నుంచి 3గంటల వరకు బయటికి వెళ్లవద్దన్నారు. వ్యవసాయ పనులు ఉదయం పూటనే పూర్తి చేసుకోవాలన్నారు. తెల్లటి దుస్తూలు వేసుకోవాలన్నారు. వయసు నిండని పిల్లలకు వివాహం చేస్తే అనారోగ్యాల భారిన పడుతారన్నారు. టీబీ ముక్త్ భారత్ కార్యక్రమం దుగ్గొండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరుగుతుందన్నారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉంటాయన్నారు. బయటికి వెళ్లే ముందు తలపాగ చుట్టుకొని వెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో డా.రాకేష్, పృద్వీరాజ్, భరత్‌కుమార్, దుర్గారాణి, వనమాల, సిహెచ్‌వో సలోమి, హెచ్‌ఈవో సాంబయ్య, ఫార్మసిస్టు సబిత, జ్యోతి, ఎల్‌డి స్వప్న, ఫార్మసిస్టు విజయలక్ష్మి, ఏఎన్‌ఎంలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.




# రేగులగూడెం పంచాయతీ అభివృద్ధికి రూ. 30 లక్షల నిధులు విడుదల

**మంత్రి శ్రీధర్ బాబు, పీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీను బాబులకు మొగిలి రాజ్‌కుమార్ యాదవ్ కృతజ్ఞతలు**

కాటారం, మే 5, ప్రభాతవార్త



కాటారం మండలం రేగులగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని పలు గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం భారీగా నిధులను మంజూరు చేసింది. రేగులగూడెం, గోపాలపూర్, దేవరాంపల్లి మరియు బూడిదపల్లి గ్రామాల్లో సి.సి రోడ్ల నిర్మాణానికి గాను సీఆర్ఆర్ నిధుల నుండి రూ. 30 లక్షల గ్రాంట్‌ను ప్రభుత్వం విడుదల చేసింది. ఈ నిధుల విడుదలపై యూత్ కాంగ్రెస్ నాయకులు మొగిలి రాజ్‌కుమార్ యాదవ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకి, అలాగే ప్రత్యేక చొరవ చూపిన పీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీను బాబుకి రేగులగూడెం గ్రామ పంచాయతీ ప్రజల తరపున, తన వ్యక్తిగతంగా వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. గత కొంతకాలంగా పెండింగ్‌లో ఉన్న సి.సి రోడ్ల సమస్య ఈ నిధులతో పరిష్కారం కానుందని రాజ్‌కుమార్ యాదవ్ పేర్కొన్నారు. ప్రజల కష్టాలను గుర్తించి వెంటనే నిధులు మంజూరు చేసినందుకు మంత్రికి రుణపడి ఉంటామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే గ్రామాలన్నీ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ నిధులతో వెంటనే పనులు ప్రారంభించి నాణ్యతతో పూర్తి చేసేలా చూస్తామని ఆయన తెలిపారు.

# మహాముత్తారంలో మంత్రి శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం

మహాముత్తారం, మే 5, ప్రభాతవార్త

మహాముత్తారం మండల కేంద్రంలో మంత్రి శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం ఘనంగా జరిగింది.సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షుడు కొండగొర్ల బాపు ఆధ్వర్యంలో ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడిన కొండగొర్ల బాపు.. సి.ఆర్.ఆర్. (కాంపోనెంట్) క్రింద మండలానికి ఒక కోటి 75 లక్షల రూపాయలు మంజూరు చేయించినందుకు మంత్రిని కొనియాడారు. ప్రతి సంవత్సరం అనేక కోట్ల నిధులతో సిసి రోడ్లు, సైడ్ డ్రైనేజీలు, వీధి లైట్లు తో పాటు అనేక అభివృద్ధి పనులకు కోట్లాది రూపాయలు మంజూరు చేస్తున్నారని పేర్కొన్నారు.మహాముత్తారం మండల అభివృద్ధి కోసం పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేసిన మంత్రి శ్రీధర్ బాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సర్పంచ్ ల ఫోరం మండల ఉపాధ్యక్షుడు గోన్కుల సత్యం, సర్పంచుల ఫోరం ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ సమ్మయ్య, సర్పంచ్ లు భూక్య తిరుపతమ్మ, చీపురు రాజక్క మల్లయ్య, బంధం బసవయ్య, పులిసే సుమలత రాజు, మహాముత్తారం నాయకులు తాటి లచ్చయ్య, రాంనేని కృష్ణంరాజు, మార్క బాపు, మాజీ వార్డ్ మెంబర్ పుట్టల మల్లయ్య పాల్గొన్నారు.



# చిదినేపల్లి అభివృద్ధికి రూ. 20 లక్షల సీఆర్ఆర్ నిధులు

**మంత్రి శ్రీధర్ బాబు చొరవతో నిధుల మంజూరు...**

**సీసీ రోడ్లు, డ్రైనేజీ సమస్యలకు పరిష్కారం...**

**మంత్రికి కృతజ్ఞతలు తెలిపిన సర్పంచ్ బాల్నే జగదీశ్వర్ రెడ్డి**

కాటారం, మే 5 ప్రభాత వార్త



మండలంలోని చిదినేపల్లి గ్రామపంచాయతీ అభివృద్ధి పథంలో దూసుకుపోతోంది. గ్రామంలో నెలకొన్న మౌలిక సదుపాయాల సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు భారీగా నిధులను మంజూరు చేశారు. మంత్రి చొరవతో రూ. 20 లక్షల సీఆర్ఆర్ నిధులు కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

**మౌలిక వసతుల కల్పనే ధ్యేయం...**

గ్రామంలోని అంతర్గత రహదారులు (సీసీ రోడ్లు), డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండటంతో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను సర్పంచ్ బాల్నే జగదీశ్వర్ రెడ్డి మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై సానుకూలంగా స్పందించిన మంత్రి శ్రీధర్ బాబు, తక్షణమే నిధులు మంజూరు చేయించారు. ఈ నిధులతో గ్రామంలో కొత్తగా సీసీ రోడ్ల నిర్మాణం, మురుగునీటి పారుదల సౌకర్యాలను మెరుగుపరచనున్నారు.

**మంత్రి శ్రీధర్ బాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు...**

నిధుల మంజూరుపై చిదినేపల్లి గ్రామ సర్పంచ్ బాల్నే జగదీశ్వర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా మంత్రి శ్రీధర్ బాబు నిరంతరం శ్రమిస్తున్నారని కొనియాడారు. వారి ప్రత్యేక సహకారంతోనే ఈ నిధులు సాధ్యమయ్యాయని, రాబోయే రోజుల్లో గ్రామాన్ని అన్ని రంగాల్లో ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని ధీమా వ్యక్తం చేశారు. గ్రామాభివృద్ధికి తోడ్పడుతున్న మంత్రికి గ్రామ ప్రజల తరపున ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# కాటారం ఆర్డీఓగా దొనకంటి రవీందర్ నియామకం

**హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ నుంచి బదిలీ**

కాటారం, మే 5, ప్రభాతవార్త

హైదరాబాద్ రేరా (రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ) నుంచి రవీందర్‌ను కాటారం రెవెన్యూ డివిజనల్ అధికారిగా నియమించేందుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నియామకం జయశంకర్ భూపాలపల్లి జిల్లా రెవెన్యూ విభాగంలో కీలక మార్పుగా పరిగణించబడుతోంది.కాటారంలో మునుపటి సబ్‌కలెక్టర్‌గా పనిచేసిన మయంక్ సింగ్‌ను హైదరాబాదుకు బదిలీ చేశారు. ఈ బదిలీతో పాటు కాటారం సబ్‌డివిజన్‌ను ఏర్పాటు చేసి, ఐఏఎస్ కేంద్ర అధికారిని నియమించారు. ఇప్పుడు రెవెన్యూ డివిజన్ ఆఫీసుగా ఆర్డీఓను నియమించడం విశేష గమనార్హం.

# బోనాలతో పులకరించిన భక్తి భావం

**డిజె , డప్పు చప్పులతో మారు మ్రోగిన మండల కేంద్రం**

చిట్యాల, మే 5 ప్రభాతవార్త:



గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన రేణుక ఎల్లమ్మ 5 వ హర్షికోత్స వ వేడుకలు అంగరంగ వైభవం జరిగాయి. మంగళవారం గౌడ కులస్తులంతా ఎల్లమ్మ తల్లికి బోనాలు సమర్పించారు. చింతలపల్లి నుండి రేణుక ఎల్లమ్మ తల్లి గుడి వరకు బోనాలతో మహిళలు బారులు తీరారు. నైవేద్యంతో కూడిన బోనాలను ఎత్తుకొని తమ భక్తి భావాన్ని చాటారు. ఈ సందర్భంగా చింతలపల్లి నుండి డీజే, డబ్బు చప్పులతో మండల కేంద్రం మారు మోగింది. డప్పు చప్పులలో మహిళ కళాకారులు పాల్గొనడం ప్రాధాన్యతను సంతరించుకుంది. గౌడ సంఘం అధ్యక్షుడు బుర్ర లక్ష్మణ్ గౌడ్ ఆధ్వర్యంలో గౌడ సంఘం నాయకులు బోనాలకు సంబంధించిన ఏర్పాట్లను చూసి అబ్బురపడ్డారు. భక్తులకు ఎ లాంటి అసౌకర్యాలు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. రేణుక ఎల్లమ్మ తల్లి వార్షికోత్స వ వేడుకలు బుధవారంతో ముగుస్తాయని అధ్యక్షుడు బుర్ర లక్ష్మణ్ గౌడ్, కమిటీ సభ్యులు తెలిపారు. డప్పు చప్పుళ్ళు, కళాకారుల నృత్యాలు చూపరులను ఆకట్టుకున్నాయి. ఐదు రోజులపాటు సాగిన రేణుక ఎల్లమ్మ వార్షికోత్స వ వేడుకలకు సహకరించిన, గౌడ కులస్తులకు, మహిళలకు , గ్రామ ప్రజలకు అధ్యక్షుడితోపాటు, సంఘం సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# ఎండల తీవ్రత పట్ల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



పెరుగుతున్న ఎండల తీవ్రత దృష్ట్యా ప్రజలు ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. వేసవి కాలంలో వడదెబ్బ (హీట్ స్ట్రోక్) ప్రమాదకరమని, ఆరోగ్య జాగ్రత్తలు పాటించడం ద్వారా వడదెబ్బ నుండి ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు.ప్రత్యేకించి చిన్నారులు, వృద్ధులు, గర్భిణీలు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారు, గుండెతదితర వ్యాధులు న్నవారు మరియు కూలీలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రజల ప్రాణ రక్షణ చాలా ప్రాధాన్యతని, అందరూ వేసవి జాగ్రత్తలను తప్పనిసరిగా పాటించాలని కలెక్టర్ పేర్కొన్నారు.వేసవిలో డీహైడ్రేషన్ సమస్య అధికంగా ఉంటుందని, రోజుకు కనీసం 12–15 గ్లాసుల నీరు త్రాగాలని సూచించారు. భోజనం మితంగా చేయాలని, ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న సమయాల్లో బయటికి వెళ్లకుండా నీడలో ఉండేలా చూసుకోవాలని అన్నారు.గుండె, ఊపిరితిత్తులు, మూత్రపిండ సంబంధిత సమస్యలు ఉన్నవారు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, వీరు త్వరగా డీహైడ్రేషన్‌కు గురయ్యే అవకాశం ఉందని తెలిపారు. ఆల్కహాల్, సిగరెట్లు, కార్బొనేటెడ్ పానీయాలను దూరంగా ఉండాలని సూచించారు.ఎండలో బయటికి వెళ్లేటప్పుడు కళ్లకు సన్ గ్లాసెస్, తలకు టోపీ లేదా కాటన్ గుడ్డ వంటివి ధరించాలన్నారు. ఉదయం 11 గంటల లోపు మరియు సాయంత్రం 4 తరువాత మాత్రమే బయటకు వెళ్లాలని, వేడి వాతావరణంలో పని చేసే వారు ప్రతి 20 నిమిషాలకు ఒకసారి ఐదు నిమిషాలు నీడలో విశ్రాంతి తీసుకోవాలని సూచించారు.ఆహారంలో ద్రవ పదార్థాలు ఎక్కువగా ఉండేలా చూసుకోవాలని, కారం మసాలాలు తగ్గించాలని తెలిపారు. ప్రయాణాల సమయంలో సోడియం, ఎలక్ట్రోలైట్ ద్రావణాలు తీసుకోవడం మంచిదని సూచించారు. పుచ్చకాయ, కీరదోస, ఖర్బూజ, తాటి ముంజలు, బీరకాయ, పొట్లకాయ వంటి నీటి శాతం అధికంగా ఉన్న పండ్లు, కూరగాయలు ఎక్కువగా తీసుకోవాలని తెలిపారు. వడదెబ్బ లక్షణాలు జ్వరం, తలనొప్పి, నీరసం, కళ్ళు తిరగడం, వాంతులు, విరోచనాలు, నోరు ఆరిపోవడం, అపస్మారక స్థితి, కలవరింతలు వంటి లక్షణాలు కనిపిస్తాయని, అలాంటి పరిస్థితుల్లో బాధితుడిని వెంటనే చల్లటి నీడ ప్రదేశానికి తరలించి, తక్షణ వైద్య సహాయం అందించాలని సూచించారు.వేసవిలో రక్షణ కోసం తగినంత నీరు, మజ్జిగ, కొబ్బరినీళ్ల తరచుగా తాగాలని, లేత రంగు కాటన్ దుస్తులు ధరించాలని సూచించారు.అలాగే అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలలు, గ్రామపంచాయతీలు, ఆశా సబ్ సెంటర్లు తదితర ప్రాంతాల్లో ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ప్రజలు వాటిని సద్వినియోగం చేసుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సూచించారు.

# శ్రీధర్ బాబుపై అసత్య ఆరోపణలు చేస్తే సహించం

**పుట్ట మధుపై కాంగ్రెస్ నేతల ధ్వజం**

**కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్లే రోడ్డు పనుల్లో జాప్యం**

**విచారణ జరిపి బ్లాక్ లిస్టులో పెట్టాలని డిమాండ్**



కాటారం, మే 5, ప్రభాతవార్త

మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుపై మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు చేస్తున్న ఆరోపణలను ఈజీఎస్ స్టేట్ కౌన్సిల్ మెంబర్ దండు రమేష్, డీసీసీ అధికార ప్రతినిధి పంతకాని సమ్మయ్యలు ఖండించారు. శంకరంపల్లిలో వారు మాట్లాడుతూ.. వందల కోట్లతో అభివృద్ధి జరుగుతుంటే, కాటారం కొయ్యూరు రోడ్డు పనుల్లో పటేల్ కన్‌స్ట్రక్షన్ కాంట్రాక్టర్ నిర్లక్ష్యమే జాప్యానికి కారణమని స్పష్టం చేశారు. ప్రతిపక్షాల కుట్రలో భాగంగానే పనులు ఆలస్యం చేస్తున్నారని అనుమానం వ్యక్తం చేస్తూ, సంబంధిత కాంట్రాక్టర్‌ను బ్లాక్‌లిస్టులో పెట్టాలని కలెక్టర్, ఆర్అండ్ బి అధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.సమావేశంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ పంతకాని తిరుమల సమ్మయ్య, సర్పంచుల ఫోరం అధ్యక్షులు కిషన్ నాయక్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ చీమల సందీప్, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి అంగజాల అశోక్ కుమార్, సీనియర్ నాయకులు లింగమళ్ల దుర్గయ్య, విలాస్ రావు, ఏఎంసీ డైరెక్టర్ పిలమరి రమేష్, గద్దం పోచయ్య, సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు తెప్పల దేవేందర్ రెడ్డి, యూత్ మండల యూత్ అధ్యక్షులు మహేష్,పాగె సురేష్, కుమ్మరి అశోక్, నారాయణ, భూపెల్లి రాజు, కోసరి భాస్కర్, కొట్టే ప్రభాకర్, గద్దె సమ్మిరెడ్డి, రాజేష్, వెంకట్ రెడ్డి, సంతోష్, కిషోర్, శేఖర్, శ్రీనివాస్, రమేష్ తదితరులు పాల్గొన్నారు

# ఆయిల్ ఫామ్ సాగుతో అధిక లాభాలు

అదనపు కలెక్టర్ సంపత్ రావు.

ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలని

రైతులకి సూచన.







**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,మే5:** రైతులు ఆయిల్ ఫామ్ సాగు ద్వారా అధిక లాభాలు పొందే అవకాశముందని, ఉద్యానవన ప్రత్యామ్నాయ పంటలపై కూడా ఆసక్తి చూపాలని జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు సూచించారు. 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా, ములుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో మంగళవారం ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ సంపత్ రావు ముఖ్య అతిథిగా హాజరై రాష్ట్ర గేయంతో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులు సాగు చేసే పంటల ధరలు డిమాండ్‌సప్లై ఆధారంగా నిర్ణయించబడతాయని, మార్కెట్లో డిమాండ్ ఉన్న పంటలను సాగు చేయడం ద్వారా మెరుగైన ఆదాయం పొందవచ్చని తెలిపారు. వంటనూనెల కోసం ఇతర దేశాలపై ఆధారపడుతున్న నేపథ్యంలో ఆయిల్ పామ్ పంటకు మంచి డిమాండ్ ఉందని పేర్కొన్నారు. ఆయిల్ ఫామ్ సాగులో అంతర్గత పంటలను కూడా సాగు చేసుకోవచ్చని, దీని ద్వారా ద్విగుణీకృత ఆదాయం పొందవచ్చని వివరించారు. ఒకసారి ఈ పంటను సాగు చేస్తే సుమారు 30 సంవత్సరాల పాటు నిరంతర ఆదాయం లభిస్తుందని చెప్పారు. ములుగు మున్సిపాలిటీ చైర్పర్సన్ చింత నిప్పుల చంద్రకళ మాట్లాడుతూ, రైతులు ఆయిల్ ఫామ్ పంటపై పూర్తి అవగాహన పెంపొందించు కోవాలని, ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలను వినియోగించు కోవాలని సూచించారు. ఉద్యానవన శాఖ అధికారి డి. సంజీవరావు మాట్లాడుతూ, ములుగు జిల్లాలో ప్రస్తుతం 1,069 మంది రైతులు 3,562.40 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగు చేస్తున్నారని తెలిపారు. ఒక ఎకరాకు ప్రభుత్వం వివిధ అంశాలపై రూ.50 వేల వరకు సబ్సిడీ అందిస్తోందని పేర్కొన్నారు. ఉద్యానవన పంటలపై కూడా సబ్సిడీ అందుబాటులో ఉందని, రైతులు పంట మార్పిడి ద్వారా ఆదాయం పెంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ ఉప సంచాలకులు పద్మావతి, ఆత్మ కమిటీ చైర్మన్ రవీందర్ రెడ్డి, కిసాన్ సెల్ అధ్యక్షుడు బొల్లెపల్లి రాజేందర్, జిల్లా మత్స్యశాఖ అధికారి సాల్మన్ రాజు, డిసిఓ రామ్మోహన్, కేఎన్ బయోసైన్స్ సంస్థ ప్రతినిధి సుధా రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులు మరియు అధికారులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## పోలీసుల ఆధ్వర్యంలో వాలీబాల్ క్రీడలు

వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త ::



ఈనెల 11 మరియు 12 తేదీలలో వెంకటాపూర్ మండల పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మండల స్థాయిలో వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు ఎస్సై చల్ల రాజు ఒక ప్రకటనలో తెలిపారు. వెంకటాపూర్ మండల పరిధిలో ఉన్నటువంటి అన్ని గ్రామాలకు సంబం ధించిన వాలీబాల్ క్రీడాకారులు తమ యొక్క జట్లను మీ యొక్క గ్రామ పోలీసు అధికారి ద్వారా లేదా నేరుగా ఎస్ఐ వెంకటాపూర్ దగ్గర రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు. మండల స్థాయిలో గెలుపొందినటువంటి ప్రధమ మరియు ద్వితీయ జట్లకు బహుమతి ప్రధానం చేసి ఈ రెండు జట్లను జిల్లా స్థాయికి పంపించడం జరుగుతుందనీ అన్నారు. జిల్లాస్థాయిలో గెలుపొందిన జట్లకు జిల్లా ఎస్పీ ద్వారా ప్రధమ మరియు ద్వితీయ బహుమతి ప్రధానం చేస్తారని పేర్కొన్నారు. వెంకటాపూర్ మండల పరిధిలో ఉన్నటువంటి వివిధ గ్రామాల యువకులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకొని మీ యొక్క జట్ల వివరాలు నమోదు చేసుకోవడం కోసం వెంకటాపూర్ ఎస్సై ఫోన్ నెంబర్ 8 7 1 2 6 7 0 0 8 3 నెంబర్ కు కాల్ చేసి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఎస్ఐ కోరారు.

## ధాన్యం కొనుగోళ్లలో పెద్ద ఎత్తున అవకతవకలు

.సీపీఎం నాయకులు సూడి కృష్ణారెడ్డి.



**గోవిందరావుపేట ప్రభాతవార్త** ములుగు జిల్లా అదనపు కలెక్టర్‌ను, సిపిఎం పార్టీ నాయకులు కలిసి కలిసి ధాన్యం కొనుగోళులలో అవకతవకలు జరుగుతున్నాయని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కమిటీ సభ్యులు కృష్ణారెడ్డి మాట్లాడుతూ, ఐకేపీ కేంద్రాల్లో క్వింటా ధాన్యానికి 3 నుంచి 6 కిలోల వరకు మిల్లర్లు కటింగ్ చేస్తున్నారని ఆరోపించారు. రైతులకు కొనుగోలు చేసిన ధాన్యానికి రసీదులు ఇవ్వడం లేదని వినతిపత్రంలో పేర్కొన్నారు. కటింగ్ పేరుతో రైతులను నిలువు దోపిడీ చేస్తున్నారని మండిపడ్డారు. వెంటనే అక్రమ కటింగ్‌ను నిలిపివేసి, రైతులు పండించిన పూర్తి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం తేమ, తాలు లేకుంటే కటింగ్ చేయవద్దని సూచించారు. రసీదులు ఇవ్వకుండా ధాన్యం తీసుకోవడం చట్టవిరుద్ధమని ఆగ్రహం వ్యక్తం చేశారు. సమస్యను పరిష్కరించకపోతే జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. రైతులకు న్యాయం జరిగే వరకు పోరాటం ఆపేది లేదని కృష్ణారెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంగ్రామ సదస్సును విజయవంతం చేయండి

మల్లంపల్లి మండల బిఆర్ఎస్ నాయకుడు మొర్రిరాజు యాదవ్



**మల్లంపల్లి, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వరంగల్‌లో నిర్వహించనున్న రైతుసంగ్రామ సదస్సును విజయవంతం చేయాలని బిఆర్ఎస్ మల్లంపల్లి మండల మాజీ యువ అధ్యక్షుడు మొర్రిరాజు యాదవ్ పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో వరంగల్ డిక్లరేషన్ సభలో కాంగ్రెస్ పార్టీ రైతులకు మోసపూరిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడిచినా, ఇప్పటికీ వాటిని అమలు చేయడంలో విఫలమైందన్నారు. రాష్ట్రంలో రైతుల సమస్యలను పట్టించుకునే పరిస్థితి లేకుండా పోయిందని, రైతు డిక్లరేషన్ పేరుతో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందని ఆరోపించారు. ఇంకా రుణమాఫీ అందని రైతులు ఉన్నారని, కౌలు రైతులను గుర్తించి రైతుబంధు ఇస్తామని చెప్పినా ఆ హామీ కూడా నెరవేర్చలేదన్నారు. రైతులు ఎరువుల కొరతతో ఇబ్బందులు పడిన పరిస్థితి నుంచి ఇప్పుడూ ధాన్యం అమ్ముకోవడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. పండించిన పంటకు సరైన ధర లేక దళారులకు తక్కువ ధరకే అమ్ముకోవాల్సి వస్తోందని, అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతుల పరిస్థితి దారుణంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ధాన్యం కొనుగోళ్లలో జాప్యం చేసి దళారులకు లాభం చేకూర్చే విధంగా ప్రభుత్వం వ్యవహరిస్తోందని విమర్శించారు. ఇప్పటికైనా కల్లాలలో ఉన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని, రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులు ఎవరూ అధైర్యపడవద్దని, బిఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ రైతుల పక్షాన పోరాటం చేస్తుందని అన్నారు. కేసీఆర్ నాయకత్వంలో మళ్లీ బిఆర్ఎస్ ప్రభుత్వం వస్తుందని, రేపటి రైతుసంగ్రామ సదస్సు దానికి నాంది అవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మల్లంపల్లి మాజీ టౌన్ ప్రెసిడెంట్ చీదర సంతోష్, మూడో వార్డ్ సభ్యుడు ఎండి పాషా, జిల్లా యువజన నాయకుడు మహమ్మద్ చోటు తదితరులు పాల్గొన్నారు

## నెట్ మీద పంచు...జిల్లా స్థాయికి ఛాన్స్.

పసర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ : పసర ఎస్. ఐ. తాజుద్దీన్



**గోవిందరావుపేట ప్రభాతవార్త** ములుగు జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గోవిందరావుపేట మండలంలో పసరపోలీస్ స్టేషన్ పరిధిలో 6.7.8. తేదీలలో క్రీడాకారులు రిజిస్టర్ నమోదు చేసుకోవాలని, మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ 11.12.13 నిర్వహించనున్నట్లు పోలీస్ అధికారులు ఎస్. ఐ. తాజుద్దీన్ తెలిపారు. జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకేన్ ఐపిఎస్ ఆదేశాల మేరకు, డీఎస్పీ రవీందర్ సూచనలతో, పసర సి.ఐ. దయాకర్ పర్యవేక్షణలో ఎస్ఐ తాజుద్దీన్ ఆధ్వర్యంలో ఈ టోర్నమెంట్ నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ తాజుద్దీన్ మాట్లాడుతూ, యువతకు ఇది మంచి అవకాశం అని పేర్కొన్నారు. క్రీడలు శారీరక దృఢత్వం పెంపొందించడంతో పాటు క్రమశిక్షణ, జట్టు భావనను పెంచుతాయని తెలిపారు. టోర్నమెంట్‌లో పాల్గొనదలచిన జట్లు తమ పేర్లను పస్రా పోలీస్ స్టేషన్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాల కోసం సంబంధిత పోలీస్ అధికారులను సంప్రదించవచ్చని తెలిపారు. మండల స్థాయిలో ప్రతిభ కనబరిచిన మొదటి రెండు జట్లకు జిల్లా స్థాయిలో ఆడే అవకాశం కల్పించనున్నట్లు అధికారులు తెలిపారు. యువతను క్రీడల వైపు ప్రోత్సహించడం మరియు పోలీస్ శాఖతో సత్సంబంధాలు పెంపొం దించడం ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యమని వెల్లడించారు .పాల్గొనదలచిన జట్లు తమ గ్రామ పోలీసు అధికారులను కూడాసంప్రదించవచ్చని, ఫోన్ నంబర్లు:పసర పోలీస్ స్టేషన్: 8712670086ఎస్.ఐ. తాజుద్దీన్: 8712670085. ఎస్సై తెలిపారు.

## స్వయం ఉపాధి దరఖాస్తుదారులు ఇంటర్వ్యూలకు హాజరవ్వాలి

**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త ::** మండలంలోని ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన స్వయం ఉపాధి లోన్ ల కోసం దరఖాస్తులు చేసుకున్న అభ్యర్థులు ఈనెల ఏడో తారీఖు గురువారం రోజున ఉదయం 11 గంటలకు మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు హాజరు కావాలని ఎంపీడీవో మూడ్ రాజు తెలిపారు. టీ ఎస్ ఓ బి ఎం ఎం ఎస్ వెబ్ సైట్ నందు ఆన్లైన్ లో నమోదు చేసిన జతపరిచిన దరఖాస్తుదారులకు ఆయా బ్యాంక్ మేనేజర్ల సమక్షంలో మండల స్థాయి లెవెల్ కమిటీ ద్వారా జాయింట్ స్క్రీనింగ్ నిర్వహిస్తున్నట్టు ఎంపీడీవో తెలిపారు. అభ్యర్థులు లోన్ కి సంబంధించిన పత్రములతో ఎంపీడీవో కార్యాలయంలో హాజరు కావాలని కోరారు.

# విద్యుత్ వెలుగునిస్తుంది

## నిర్లక్ష్యం చీకటి చేస్తుంది

## డివిజనల్ ఇంజనీర్ నాగేశ్వరరావు.



**గోవిందరావుపేట ప్రభాతవార్త.** విద్యుత్ వెలుగునిస్తుందని, నిరక్ష్యంగా వ్యవహరిస్తే జీవితం చీకటి చేస్తుందని ములుగు జిల్లా డివిజనల్ ఇంజనీరింగ్ అధికారి నాగేశ్వరావు అన్నారు. మండలంలోని పసరలో మంగళవారం విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో విద్యుత్ భద్రత వారోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. మే 5 నుంచి 11 వరకు వారం రోజుల పాటు జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా డివిజనల్ ఆఫీసర్ విద్యుత్ శాఖ మాట్లాడుతూ, విద్యుత్ ప్రమాదాల వల్ల ఏటా అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారు. చిన్న జాగ్రత్తతో పెద్ద ప్రమాదాలను నివారించవచ్చు. తడి చేతులతో స్విచ్‌లు వేయరాదు, తెగిపడిన తీగల జోలికి వెళ్లరాదు, ఇంట్లో ఎర్తింగ్ తప్పనిసరి అని సూచించారు. వారోత్సవాల్లో భాగంగా పాఠశాలలు, గ్రామాల్లో అవగాహన



సదస్సులు, ర్యాలీలు, కరపత్రాల పంపిణీ చేపట్టనున్నారు. రైతులకు బోరు మోటార్లు, ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నారు. పాత వైర్లు, శిథిల స్తంభాలను గుర్తించి మరమ్మతులు చేస్తామని తెలిపారు. విద్యుత్ సంబంధిత ఫిర్యాదులకు 1912 టోల్ ఫ్రీ నంబర్‌కు కాల్ చేయాలని, అత్యవసర సమయంలో వెంటనే సమాచారం అందించాలని అధికారులు కోరారు. "ప్రమాదం జరిగాక బాధపడేకంటే, ముందే మేల్కొనడం ఉత్తమం" అని డీఈ పిలుపునిచ్చారు. తదనంతరం పసర లైన్ ఇన్స్పెక్టర్ దండు రామచంద్రయ్య, లైన్ మెన్ మొగిలి వేణు లకు శ్రామిక శక్తి అవార్డు వచ్చిన సందర్భంగా సర్పంచ్ భూక్య సుమలత, ఉపసర్పంచ్ సప్పిడి సంజన, పసర గ్రామపంచాయతీ సెక్రటరీ కొర్ని బెల్లి సతీష్, ముివ్వ రామారావు, భాను ప్రకాష్ లు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎ.డి. వేణుగోపాల్, ఎ.ఈ. దేవ్ సింగ్ లైన్ మెన్ తిరుపతిరెడ్డి, మాజీ పిఎసిఎస్ చైర్మన్ పన్నాల ఎల్లారెడ్డి, మాజీ ఎంపీపీ సూడి శ్రీనివాస్ రెడ్డి, తక్కలపల్లి దేవేందర్ రావు, ఏనుగు రవీందర్ రెడ్డి, కర్ర సాంబశివరెడ్డి, భవన నిర్మాణ శ్రామిక సంఘం జిల్లా కార్యదర్శి యనమద్దిని శ్రీనివాస్, మద్దినేని త్యాగరాజు, పిట్టల కృష్ణ, రెడ్డి కర్ణాకర్ రెడ్డి, పగిళ్ల జనార్ధన్ రెడ్డి, ఈలేటి లింగారెడ్డి, దార నిరంజన్, పూజారి శ్రీనివాస్ గౌడ్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఏటూర్‌నాగారం వార్త

# శ్రీ హేమాచలుడికి చక్రస్నానం

## చివరి దశకు చేరిన బ్రహ్మోత్సవాలు.





**మంగపేట మే5, ప్రభాతవార్త.** మంగపేట మండలంలోని మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీ ృ నరసింహా స్వామి. బ్రహ్మోత్సవాలు అంగరంగా వైభవంగా జరుగుతున్నాయి. ఈనెల 6వ తేదితో ముగియనున్నాయి. మంగళవారం బ్రహ్మత్సవాల్లో బాగంగా 9రోజు ఉదయం 9గంటలకు లకు ఉత్సవ మూర్తులకు నవకలశ స్నపనం ఉదయం 10గంటలకు చక్రస్నానం. సుదర్శన నరసింహ హవనం సాయంత్రం 5గంటల వరకు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భద్రాచలం సీతా రామ చంద్ర స్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అర్చకులు కార్యక్రమం లో పాల్గొన్న దేవస్థానం కార్యనిర్వహణాధికారి వీరస్వామి,, శ్రీ హేమాచల లక్ష్మీ ృ నృసింహస్వామి ఆలయ బ్రహ్మోత్సవాల నిర్వాహక పూజారులు అమరవాది మురళీ కృష్ణమాచార్యులు, వారి బృందం, శ్రీహేమాచల లక్ష్మీ ృనరసింహ స్వామి ఆలయ ప్రధాన అర్చకులు ముక్కామల రాజశేఖర శర్మ, అర్చకులు కారంపూడి పవన కుమారాచార్యులు, యేడునూతల ఈశ్వర చంద్ శర్మ, ముక్కామల వేంకట నారాయణ శర్మ అనిపెద్ది రాజీవాచార్యులు తదితరుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు.

# దుప్పిని వేటాడిన కేసులో నిందితుల అరెస్ట్

## వన్యప్రాణి సంరక్షణ చట్టం కింద కేసు నమోదు

## ఎఫ్ ఆర్ వో అబ్దుల్ రెహమాన్



**ప్రభాతవార్త ఏటూర్ నాగారం మే 5:** మండలంలోని చిన్న బోయినపల్లి అటవీ క్షేత్ర పరిధిలో దుప్పిని వేటాడిన కేసులో ముగ్గురు నిందితులను అరెస్టు చేసి రిమాండ్ పంపించినట్లు దక్షిణ అటవీ క్షేత్ర అధికారి అబ్దుల్ రెహమాన్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని షాపెల్లి గ్రామానికి చెందిన ఉన్నిని లచ్చిమి, యలం చందు, మరియు ఆకుల వారి ఘనపురం కు చెందిన కు డుదుల నర్సింగరావు, లపై వన్య ప్రాణి సంరక్షణ చట్టం కింద 1972 ప్రకారం కేసు నమోదు చేసి కోర్టుకు రిమాండ్ నిమిత్తం పంపించినట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ సిహెచ్ నారాయణ ఎఫ్బి ఓ కేఎం చిట్టి దయానంద్ బేస్ క్యాంప్ సిబ్బంది సాంబ ప్రశాంత్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు మండలంలో మంత్రి పర్యటన

**గోవిందరావుపేట ప్రభాతవార్త**



బుధవారం మండల కేంద్రంలోని ఉదయం 9 గంటలకు, ఎఫ్.సి.ఐ. గోదాం నందు సహకార సంఘం ఆధ్వర్యంలో చేసిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ మాత్యులు దనసరి అనసూయ సీతక్క, ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ వస్తున్నారని, కావున గోవిందరావుపేట మండల కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, జిల్లా అనుబంధ సంఘాల నాయకులు, మండల, మండల అనుబంధ సంఘాల నాయకులు, గ్రామ నాయకులు, సర్పంచులు, ఉపసర్పంచులు, యూత్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సోదరులు అందరూ హాజరయి మంత్రి సీతక్క పర్యటనను విజయవంతం చేయాలని, మండల అధ్యక్షుడు పాలడుగు వెంకట కృష్ణ కోరారు

# ప్రధాని మోడీ బహిరంగసభను విజయవంతం చేయండి

**తరిగొప్పుల, మే 5 ప్రభాతవార్త :**



భారతీయ జనతాపార్టీ మండలఅధ్యక్షుడు ఆవుల శ్రీనివాస్‌యాదవ్ ఆధ్వర్యంలో తరిగొప్పుల మండలకేంద్రంలోని శ్రీ క్రిష్ణగీతా మందిరం నందు ముఖ్యనాయకుల సన్నాహక సమావేశం మంగళవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా జిల్లా సీనియర్ నాయకుడు మండల ప్రబారి శోభనబోయిన శివరాజ్ యాదవ్ హాజరై మాట్లాడుతూ నరేంద్రమోడీ మూడోసారి అధికారం చేపట్టిన తర్వాత మొదటిసారి మన తెలంగాణ రాష్ట్రానికి వస్తున్నారని, తరిగొప్పుల మండలం నుండి భారతీయ జనతాపార్టీ నాయకులు, కార్యకర్తలు , అభిమానులు అందరూ తప్పకుండా పెద్దసంఖ్యలో ఈనెల 10న ఆదివారం హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో జరగబోయే సభకు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బండప్రసాద్, ఎడెల్లి రామ్‌నర్సింహారెడ్డి, మండలప్రధాన కార్యదర్శి పబ్బోజు రామ్ బ్రహ్మాచారి, కొన్నెరాజు, మండల ఉపాధ్యక్షులు తలకొక్కుల శ్రీనివాస్, బెల్లం రమేష్, మూడవత్ రవినాయక్, భూక్య శ్రీకాంత్ నాయక్, జొన్నగోనిరాజు, అరవింద్, చిరంజీవి, రఘు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా హనుమాన్ నగర సంకీర్తన

**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త ::**



మండలంలోని పాపయ్యపల్లి గ్రామంలో హనుమాన్ భక్తులు శ్రీ భక్తాంజనేయ శోభాయాత్ర, నగర సంకీర్తన అత్యంత వైభవంగా నిర్వహించారు. భక్తాంజనేయ దేవస్థానం నుండి ఆంజనేయ స్వామి మహా శోభాయాత్ర (నగర సంకీర్తన). అంగరంగ వైభవంగా కొనసాగింది. గ్రామంలోని హనుమాన్ మాలాధార భక్తులు ఉదయం నాలుగు గంటలకు లేచి పూజా కార్యక్రమం చేసుకొని నగర సంకీర్తన ప్రారంభించారు. జైశ్రీరామ్, జై హనుమాన్ అంటూ గ్రామంలోని వీధులన్నీ కలియ తిరుగుతూ రామనామం స్మరించుకుంటూ తిరుగుతుంటే గ్రామ మహిళలు హనుమాన్ భక్తులు మంగళహారతులతో స్వాగతం పలికారు. గ్రామమంతటా రామనామం మారుమోగింది అనంతరం భక్తులు గ్రామం సుభిక్షంగా ఆయురారోగ్యాలతో ఉండాలని గ్రామంలో పసిడి పంటలు సమృద్ధిగా పండాలని శ్రీ భక్త ఆంజనేయ స్వామిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని ఆంజనేయ స్వామి భక్తులు, గురుస్వాములు, కన్యసాములు, గ్రామస్తులు, మహిళలు, ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# వినియోగదారులకు అవగాహన కల్పించాలి

## - డీఈ లక్ష్మీనారాయణ రెడ్డి

**నర్మెట, మే 5 ప్రభాతవార్త :** విద్యుత్ వినియోగదారులకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని, సిబ్బంది భద్రతప్రమాణాలు పాటించాలని విద్యుత్ డిఈ లక్ష్మీనారాయణ రెడ్డి అన్నారు. భద్రతా వారోత్సవాల సందర్భంగా ఉమ్మడి మండలాల సిబ్బందికి మండలకేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన సదస్సులో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా వాల్‌పోస్టర్లు కరపత్రాలను విడుదల చేశారు. కార్యక్రమంలో ఏఈజీ నాగేందర్ ఎస్ఎల్ఐ సురేందర్‌రెడ్డి, ఎల్ఐ భూక్యబాలు, ఏఎల్ఎం సురేష్, కిష్టయ్య, వెంకటయ్య, జగన్మోహన్ రెడ్డి, హేమంత్, హుస్సేన్, నరసయ్య, క్రాంతి, రవి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## మక్కజొన్నలు కొనాలని - రైతులతో కలిసి మాజీ ఎమ్మెల్యే ధర్నా

ఆత్మకూరు, ప్రభాతవార్త మే 5:





మక్కజొన్నలు కొనుగోలు వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి రైతులతో కలిసి గూడెప్పాడ్ క్రాస్ వద్ద ధర్నా చేపట్టారు. గూడెప్పాడు మార్కెట్‌ను సందర్శించిన ఆయనకు రైతులు తమ సమస్యలను వివరించారు. కాంటాలు వేయకపోవడం, బస్తాలు తరలించకపోవడంతో నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. కొనుగోలు ప్రక్రియలో జాప్యం, అవకతవకలు జరుగుతున్నాయని ఆరోపించారు. దీనిపై స్పందించిన మాజీ ఎమ్మెల్యే మక్కజొన్నలు కొనుగోలు తక్షణమే ప్రారంభించి, కాంటాలు వేసిన బస్తాలను వారం రోజుల్లో తరలించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేకపోతే రైతులతో కలిసి ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ధర్నా విషయం తెలిసిన వెంటనే ఆత్మకూరు ఎస్సై తిరుపతి ఘటన స్థలానికి చేరుకుని రైతులు, నాయకులతో మాట్లాడి ధర్నాను విరమింప చేశారు. అనంతరం ఏర్పడిన ట్రాఫిక్‌ను సమర్థంగా నియంత్రిస్తూ వాహనాల రాకపోకలు సజావుగా కొనసాగించేలా చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో రైతులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు

## బి.ఆర్.అంబేద్కర్ భారత దేశ ప్రజలందరివాడు

కాజిపేట్ మండల్ మే5(ప్రభాతవార్త)

డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కేవలం ఒక కులానికి(మాదిగ లేదా మాల) పరిమితమైన నాయకుడు కాదు, ఆయన అందరివాడు, భారత దేశ ప్రజలందరి ఆస్తి. రాజ్యాంగ నిర్మాతగా, సామాజిక సంస్కర్తగా ఆయన దేశానికి చేసిన సేవలు అపారం.డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీనవర్గాల,ఆశాజ్యోతి,ఆధునిక భారతదేశ నిర్మాత. కుల వివక్షను ఎదుర్కొని, సమానత్వం, న్యాయం స్వేచ్ఛ కోసం పోరాడిన ఆయన, చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించి అందరికీ సమాన అవకాశాలు కల్పించారు. ఆయన ఆశయాలు, ఆలోచనలు నేటి యువతకు,స్ఫూర్తిదాయకం.అంబేద్కర్ కేవలం దళితుల కోసం మాత్రమే కాకుండా, అణగారిన వర్గాల, మహిళల, కార్మికుల హక్కుల కోసం తన జీవితాన్ని అంకితం చేశారు. భారతదేశ ప్రజాస్వామ్యానికి పునాదులు వేస్తూ, రాజ్యాంగ ముసాయిదా కమిటీ ఛైర్మన్‌గా బాధ్యతలు నిర్వహించారు.డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ భారత రాజ్యాంగం ద్వారా కుల, మత, లింగ, ఆర్థిక బేధాలు లేకుండా 18 ఏళ్ల పైబడిన ప్రతి పౌరుడికి సార్వజనీన వయోజన ఓటు హక్కు కల్పించారు. చారిత్రకంగా అణగారిన వర్గాలు రాజకీయంగా ఎదగడానికి, సామాజిక న్యాయం సాధించడానికి ఓటు హక్కు అత్యంత ముఖ్యమైన సాధనమని ఆయన నమ్మారు. సమానత్వ వాది కుల నిర్మూలన, అంటరానితనం నిర్మూలన కోసం పోరాడారు,"సమానత్వం లేని స్వేచ్ఛ, ప్రజాస్వామ్యం,స్వేచ్ఛ లేని సమానత్వం నిరుపయోగం"అని నమ్మారు.మహిళలకు సమాన హక్కులు, ఆస్తి హక్కులు కల్పించాలని బలంగా వాదించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తన అద్భుతమైన మేధస్సుతో,అలుపెరగని పోరాటంతో భారతదేశాన్ని ఆధునిక ప్రజాస్వామ్య దేశంగా మార్చిన మహనీయుడు. అందుకే, ఆయన కేవలం ఒక వర్గానికి పరిమితం కాకుండా అందరివాడిగా నిలిచారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలను ఏర్పాటు చేయడం వెనుకముఖ్యమైన సామాజిక, రాజకీయ చారిత్రక కారణాలు ఉన్నాయి. అంబేద్కర్‌ను కేవలం ఒక కులానికి చెందిన





నాయకుడిగా కాకుండా, ఆధునిక భారతదేశ నిర్మాతగా భావించి ఆయన విగ్రహాలనుప్రతిష్ఠించడం జరుగుతుం ది.సమానత్వం,ఆ త్మగౌరవానికి,చి హ్నాం,దళితులు,సామాజికంగా,ఆర్థికంగా వెనుకబడిన వం ్గాల ఆత్మగౌరవానికి అంబేద్కర్ విగ్రహాలు ప్రతీకలుగా నిలుస్తాయి. తరతరాలుగా అణచివేతకు గురైన వర్గాలకు ఇవి స్ఫూర్తిని, సమానత్వ భావనను కలిగిస్తాయి.భారతదేశ రాజ్యాంగాన్ని రచించిన వ్యక్తిగా, ప్రజాస్వామ్య సూత్రాలను, చట్టబద్ధమైన హక్కులను మనకు అందించిన మహనీయుడిగా ఆయనను స్మరించుకోవడానికి విగ్రహాలు నివాళిగా నిలుస్తాయి.అంబేద్కర్ విగ్రహాలు, ముఖ్యంగా చేతిలో రాజ్యాంగ పుస్తకంతో ఉన్న విగ్రహాలు, ప్రజలకు తమ హక్కుల గురించి చైతన్యం కలిగిస్తాయి. ఇవి నిరంతరం అణచివేతపై పోరాడమని, సమానత్వం కోసం శ్రమించమని ప్రజలకు సందేశాన్ని ఇస్తాయి. అంబేద్కర్ విగ్రహాలు,ప్రజాస్వామ్యానికి భౌతిక,చిహ్నాలుగాపరిగణించబడతాయి.ప్రజాస్వామ్య సూత్రాలు ప్రమాదంలో పడినప్పుడు, ప్రజలను ఐక్యం చేయడానికి ఆయన భావజాలం,విగ్రహాలు వేదికగా నిలుస్తాయి.అంబేద్కర్ విగ్రహాలు సాధారణంగా ఒక వైపు(ముందుకు)చూపిస్తూ,ప్రజలు ముందుకు సాగాలని,వెనుకబడిన ఆలోచనలను వదిలి, జ్ఞానం అభివృద్ధి వైపు ప్రయాణించాలని సందేశాన్ని,ఇస్తాయి.హైదరాబాద్‌లోని 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం వంటి భారీ నిర్మాణాలు, ఆయన,ఆలోచనలు,చరిత్ర రానున్న తరాలకు తెలియజేయడానికి,ఆయన చేసిన గ్రామంలో,పట్టణంలో కూడలి జంక్షన్ వద్ద అంబేద్కర్ విగ్రహం తప్పనిసరి ఏర్పాటు చేయాలని వారు అన్నారు

## కేటీఆర్,వ్యాఖ్యలకు,జంగా.రాఘవరెడ్డి ఘాటైన వాక్యాలు

కాజిపేట్ మండల్ మే5(ప్రభాతవార్త)



జంగా.రాఘవ రెడ్డి మాట్లాడుతూ,నేడు వడ్ల కల్లాలు,తిరుగుతూ,మొసలి కన్నీరు కారుస్తున్న కేటీఆర్ కి గతాన్ని గుర్తు చేయాల్సిన బాధ్యత మాపై ఉంది. పదేళ్ల పాటు అధికారాన్ని అడ్డం పెట్టుకుని రైతుల రక్తం తాగిన మీరు,నేడు ప్రజా ప్రభుత్వంపై విమర్శలు చేయడం"దెయ్యాలు వేదాలు వల్లించినట్లు"ఉంది.నాడు బేడీలు.నేడు భరోసా, కేటీఆర్ ఖమ్మం మార్కెట్ యార్డులో మిర్చికి,గిట్టుబాటు ధర అడిగినందుకు రైతులకు చేతులకు బేడీలు వేసి, పోలీస్ స్టేషన్లలో పెట్టి చిత్రహింసలు పెట్టిన ఘటన మర్చిపోయారా?నాడు రైతులను జైలుకు పంపిన ఘనత మీది.నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రైతులకు ఏకకాలంలో ..2 లక్షల రుణమాఫీ చేసి,ఆర్థిక భరోసా కల్పిస్తున్న ఘనత మా ప్రజా ప్రభుత్వానిది.ఉత్తమ్ కుమార్ రెడ్డి పై విమర్శలు.సూర్యుడిపై ఉమ్మి వేయడమే,రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి, ఉత్తమ్ కుమార్ రెడ్డి అహర్నిశలు శ్రమిస్తూ,ధాన్యం సేకరణలో,పారదర్శకతను పెంచారు.గతంలో మీ హయాంలో మిల్లర్లతో కుమ్మక్కై రైతులను దోచుకున్న చరిత్ర మీది.

ఉత్తమ్ కుమార్ రెడ్డి రైతులకు సకాలంలో చెల్లింపులు జరిగేలా చూస్తుంటే,ఓర్వలేక,అసత్యప్రచారాలు చేస్తున్నారు.ఆయన నిజాయితీని ప్రశ్నించే స్థాయి కేటీఆర్‌కు లేదు.

**కల్లాల్లో డ్రామాలు వద్దు కేటీఆర్,**

కేసీఆర్ ఫామ్ హౌస్,కే,పరిమితమైతే, మీరు ట్విట్టర్ లో కాలక్షేపం చేశారు. ఇప్పుడు అధికారం పోయేసరికి కల్లాలు గుర్తొచ్చాయా మొక్కజొన్న,ధాన్యం కొనుగోళ్లలో ఎక్కడా జాప్యం లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంటే,చిల్లర రాజకీయాల కోసం రైతులను తప్పుదోవ పట్టించకండి.హరీష్ రావు అప్పుడు ఒక మాట, ఇప్పుడు ఒక మాట మాట్లాడుతూ తన అస్తిత్వాన్ని కాపాడుకునే ప్రయత్నం,చేస్తున్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలన-రైతు పక్షపాత పాలన,మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొద్ది నెలల్లోనే వేల కోట్ల రూపాయల రుణమాఫీని అమలు చేసి చూపింది.రైతు,భరోసా,గిట్టుబాటు ధర, మరియు సకాలంలో ధాన్యం సేకరణే మా లక్ష్యం.మీ పదేళ్ల అవినీతి పాలనను ప్రజలు బొంద పెట్టారు.ఇప్పటికైనా పద్ధతి మార్చుకోకపోతే తెలంగాణ రైతాంగమే మీకు తగిన బుద్ధి చెబుతుంది.కేటీఆర్,కేసీఆర్ గుర్తుంచుకోండి.మీ,బెదిరింపులకు,డ్రామాలకు భయపడే వారు ఎవరూ లేరు.ప్రజా ప్రభుత్వం రైతుల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు వెళ్తోంది. రైతులకు మేలు,జరుగుతుంటే చూసి తట్టుకోలేని మీ నైజం,బయటపడింది.అని వ్యాఖ్యలు చేశారు




## శ్రమ శక్తి అవార్డు గ్రహీతను అభినందించిన కడియం

ధర్మసాగర్ మే 5( ప్రభాతవార్త)

: హైదరాబాద్‌లోని రవీంద్రభారతి వేదికగా మేడే సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రదానం చేసే శ్రమ శక్తి అవార్డు భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి నల్ల స్వామికి కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకట స్వామి చేతుల మీదుగా అందజేశారు.అనంతరం హన్మకొండ జిల్లాలో రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి ప్రస్తుత స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి నివాసంలో మరోసారి అవార్డును అందుకున్నారు.ఈ సందర్భంగా నల్ల స్వామిని కడియం అభినందించారు. ఈ సందర్భంగా శ్రమశక్తి అవార్డు గ్రహీత నల్ల స్వామి మాట్లాడుతూ 2003 నుంచి కార్మిక సంఘంలో వివిధ హోదాల్లో పనిచేస్తూ గ్రామ,మండల, జిల్లా,రాష్ట్ర స్థాయిలో సేవలు అందించినట్లు తెలిపారు.తన సేవలను గుర్తించి ప్రభుత్వం అవార్డు ఇవ్వడం ఆనందంగా ఉందని,కార్మికుల సంక్షేమం కోసం అహర్నిశలు పోరాడుతానని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గిన్నారపు మహేందర్,జిల్లా కార్యదర్శి ఎడ్ల బుగులయ్యతో పాటు పలువురు నాయకులు, కార్మికులు పాల్గొన్నారు



## కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడిగా రేవూరి జలంధర్ రెడ్డి

ఆత్మకూరు ప్రభాత వార్త మే 5



ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన రేవూరి జలంధర్ రెడ్డిని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా నియమించారు. ఈ నియామకాన్ని పరకాల నియోజకవర్గ శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి ప్రకటించారు. ఈ సందర్భంగా స్థానికులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు జలంధర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన నియామకంతో మండలంలో పార్టీకి మరింత బలం చేకూరుతుందని అభిప్రాయపడ్డారు. తనపై విశ్వాసం ఉంచి బాధ్యతలు అప్పగించిన పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, డిసిసి అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులకు జలంధర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అహర్నిశలు శ్రమిస్తానని, కార్యకర్తలందరితో కలిసి పనిచేస్తానని తెలిపారు.

## సమాజంలో ఉన్న అసమానతలను నిర్మూలించలి

రాయపర్తి ప్రభాతవార్త మే 5

సమాజంలో ఉన్న అసమానతలను నిర్మూలించడమే జయం ఐ జస్టిస్ మూమెంట్ ఆఫ్ ఇండియా లక్ష్యమని కేయు అసిస్టెంట్ రిజిస్టర్ అశోక్ బాబు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో జేఎంఐ మెంబర్షిప్ డ్రై కార్యక్రమాన్ని నిర్వహించగా అశోక్ బాబు సంస్థ కోఆర్డినేటర్ కనకారావు పరశురాములు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలోని అసమానతలను తొలగించి సామాజిక న్యాయాన్ని స్థాపించినందుకు సంస్థ పనిచేస్తుందన్నారు ప్రతి ఒక్కరు సంస్థ ఆశయాలను అవగాహన చేసుకుని సభ్యత్వ నమోదు భాగస్వాములు కావాలని కోరారు ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు గాదె శ్రీనివాస్ , తోడే టి అంజనేయులు, వద్దూరి స్వామి అయిత మల్లేష్ పోలేపాక బిక్షపతి తదితరులు పాల్గొన్నారు






# అక్రమ పశువుల రవాణా హేయమైన చర్య

## 89గోవులు పది లక్షల విలువచేసే వాహనాలు స్వాధీనం

## కె.యు.సి ఇన్స్పెక్టర్ ఎస్. రవికుమార్

వరంగల్ క్రైం మే 5 ప్రభాతవార్త

అక్రమంగా గోవులను తరలిస్తున్న ముఠాను కాకతీయ యూనివర్సిటీ పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల నుండి 89 గోవులను 10 లక్షల విలువ గల బ్రేజ్జా, ఇన్నోవా, లారీని స్వాధీనం చేసుకున్నారు. ఈ అరెస్టుకు సంబంధించి వివరాలు ఇన్స్పెక్టర్ రవికుమార్ వెల్లడిస్తూ నిందితుల్లో హైదరాబాద్ బండ్లగూడకు చెందిన మహమ్మద్ ఇబ్రాహీం కూరేషీ24, వృత్తి పశువుల వ్యాపారి, సంగారెడ్డి జిల్లాకు చెందిన మహమ్మద్ ముకిద్27, వృత్తి డ్రైవర్, జహీరాబాద్ కు చెందిన చిద్గిద్దెలు యాకూబ్ పురాకు చెందిన షేక్ అబ్దుల్ అర్షద్36 లు గత కొంత కాలంగా పశువులను అక్రమ రవాణా చేస్తూ డబ్బులు సంపదిస్తున్నారు. ఈ నెల బక్రీద్ ఉన్నందున బారీ మొత్తంలో చింతూరు నుండి పశువులను తీసుకొని ఈ నెల 2న ఒక కంటైనర్ ను తీసుకొని చింతూరు పశువుల సంతకు పోయి




సుమారు 11,00.000విలువ గల ఆవులను ఎద్దులను కొనుగోలు చేసారు. అట్టి పశువులను కంటైనర్ లో 3న రాత్రి ఎక్కించి ఇన్నోవా కార్లో కంటైనర్ ముందు ఎస్కార్ట్ చేస్తూ బయలుదేరి చింతూరు, భద్రాచలం, ఇల్లందు మహబూబాబాద్ తొర్రూరు, జనగాం మీదుగా జహీరాబాద్ కు వెళ్తున్నారు. జనగాం బ్రిడ్జి వద్ద కొందరూ వ్యక్తులు పశువులను తరలిస్తున్న కంటైనర్ ను వెంబడించారు. ఇంతకు ముందు కూడ మమ్మల్ని పోలీసులకు పట్టించి మా వ్యాపారానికి నష్టం కలిగిస్తున్నారని వారిని ఇన్నోవా కార్ తో గుద్ది చంపాలని చూసారు. పిర్యాది కారును వెనుక నుండి గుద్దే ప్రయత్నం చేయగా వారు కంటైనర్ ను వదలి వరంగల్ వైపు పారిపోతుండగా, ఇన్నోవా కారుతో వారిని వెంబడిస్తూ కరుణాపురం బ్రిడ్జి సమీపంలో మరొక షిఫ్ట్ డిజైర్ కారు లో ముగ్గురు వ్యక్తులు నేరస్థుల కారును వెంబడిస్తూ హనుమకొండ చింతగట్టు బ్రిడ్జి వద్ద ఒ.ఆర్.ఆర్ దిగి కరీంనగర్ వైపు వెళ్తుండగా ఆ కారును వెనుకనుండి గుద్దగా వారి కారు డివైడర్ కు ఢీ కొట్టి ఆగి పోయ్యింది. కారులో నుండి పిర్యాది మరొక వ్యక్తి బయటకు రాగా కారులో తెచ్చుకున్న రాడ్డును తీసుకొని పిర్యాది పై దాడి చేయగా అతని తల పగిలింది, అతనితో ఉన్న వ్యక్తి అడ్డురాగా అతనిపై దాడి చేయుటకు ప్రయత్నం చేయగా వారు ఇరువురు వారి యొక్క బ్రేజ్జా కారును అక్కడే వదిలేసి అరుస్తూ పారిపోగా, వారి కారును దోపిడి చేసుకొని పశువులు గల కంటైనర్ తో పారిపోగా ఇట్టి విషయం పై బానవత్ నాగ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నలుగురు నిందితులను మంగళవారం గిర్నిబావి వద్ద పట్టుకున్నారు. స్వాదీనం చేసుకున్న 89 గోవులను వాటి సంరక్షణ నిమిత్తం ధర్మసాగర్ గోశాలకు పంపడం జరిగింది. ఈ సమావేశంలో ఎస్సై నవీన్ కుమార్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ముున్సిపల్ కార్పొరేషన్ పై బిఆర్ఎస్ కార్యకర్తల దాడి

వరంగల్ సిటి మే5 ప్రభాతవార్త





వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంపై బీఆర్ఎస్ కార్యకర్తలు దాడి చేశారు.దాడి సంఘటనలో కార్పొరేషన్ లోని అద్దాలు, ఫర్నిచర్ ధ్వంసం మైనట్టు తెలిపారు.మంగళవారం రోజున వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం లోకి బిఆర్ఎస్ కార్యకర్తలు చొరబడి దాడి కి పాల్పడినట్టు వివరించారు.దాని కి గల కారణం నగరంలో బిఆర్ఎస్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన రైతు సభ కు కేటిఆర్ వస్తుందన్న నగరంలో ఫ్లెక్సీ ల తో నింపారు.దానితో మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బంది తొలగించడం తో ఆగ్రహానికి గురైన బిఆర్ఎస్ కార్యకర్తలు కార్పొరేషన్ పై దాడికి పాల్పడ్డారు. అనంతరం నాయిని రాజేందర్ రెడ్డి పై నిరసన తెలిపారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు కావాలనే బిఆర్ఎస్ ఫ్లెక్సీలు తొలగించి,సభను భగ్నం చేయడానికి పూనుకున్నారని అన్నారు.దానిలో భాగంగా ఫ్లెక్సీలు తొలగిస్తున్నారని ఆరోపించారు.ఎట్టి పరిస్థితుల్లో సభ ను అడ్డుకోలేరని వెల్లడించారు.కాగా మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయానికి సంబంధిత పోలీస్ అధికారులు చేరుకొని సంఘటన ను అదుపులోకి తీసుకున్నారు.

# రైతు గోస పట్టదా? జాతీయ రహదారిపై బీజేపీ ధర్నా

వర్ధన్నపేట/మే 05 ప్రభాత వార్త

రైతుల ఆవేదన రోడ్డెక్కింది. పండించిన పంటను అమ్ముకోవడానికి పడుతున్న అవస్థలపై కమల దళం కదం తొక్కింది. వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలోని జాతీయ రహదారి 563 పై మంగళవారం ఉద్రిక్తత చోటుచేసుకుంది. వ్యవసాయ మార్కెట్‌లో ధాన్యం, మక్కల కొనుగోలు ప్రక్రియ మందగించడాన్ని నిరసిస్తూ బీజేపీ నేతలు ధర్నా చేపట్టారు.

**రాస్తారోకోతో స్తంభించిన ట్రాఫిక్**

బిజెపి కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో జరిగిన ఈ నిరసన కారణంగా వరంగల్ ఖమ్మం ప్రధాన రహదారిపై కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. రైతుల పక్షాన నిలబడతామంటూ బీజేపీ నేతలు రోడ్డుపై బైఠాయించడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడంతో ప్రయాణికులు కొంత సమయం పాటు ఇబ్బందులు పడ్డారు.

**ప్రభుత్వ తీరుపై విమర్శల అస్త్రాలు**




ఈ సందర్భంగా బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు బసవపురం లక్షీ ్మ నరసయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. ఇల్లంద వ్యవసాయ మార్కెట్‌లో మక్కలు, వరి కొనుగోలు సజావుగా సాగడం లేదని, దీనివల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మండిపడ్డారు. కాంటాలు అయిన బస్తాలను సైతం ట్రాన్స్పోర్ట్ చెయ్యాడం లేదు అంటే మీ అసమర్థత ఏంటో అర్థం అవుతుందని రాష్ట్రానికి మక్కల కొనుగోలుకు కేంద్రప్రభుత్వం మార్కెట్,ఐకెపి,సొసైటీ లకు నిర్వహణ ఖర్చులు సబ్సిడీ లు ఇస్తున్నప్పటికి రైతులపై భారం వేస్తూ గన్ని బ్యాగులు,సుతిల్, కి డబ్బులు కట్టించుకోవడం సబబు కాదని , ఆరుగాలం కష్టపడి పంట పండించిన రైతుకు గౌరవం లేకుండా పోయిందని, ప్రభుత్వం కేవలం మాటలకే పరిమితమవుతోందని ధ్వజమెత్తారు. జాప్యం చేయకుండా కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసి, రైతులను ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. రైతును మోసం చేస్తున్న ఈ ప్రభుత్వం, తక్షణమే కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యాన్ని సేకరించాలి. లేనిపక్షంలో పోరాటాన్ని ఉధృతం చేస్తాం అని హెచ్చరించారు. ధర్నా ఉధృతం కావడంతో పోలీసులు రంగప్రవేశం చేశారు. ట్రాఫిక్ క్లియర్ చేసే క్రమంలో ఆందోళనకారులను అడ్డుకున్నారు. బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు బసవపురం లక్షీ ్మ నర్సయ్య, ఉపాధ్యక్షులు మల్లాది తిరుపతి రెడ్డి శ్రీధర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్ ల సహా పలువురు నాయకులను పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అనంతరం వాహనాలకు ఇబ్బంది కలగకుండా రూట్ క్లియర్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ,మండల బీజేపీ శ్రేణులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ వేతనదారులు అధిక సంఖ్యలో హాజరవ్వాలి

## ఈ జీ ఎస్ ఏపిఓ చంద్రకాంత్, ఏపిఎం ఈశ్వర్ లు

గీసుగొండ ప్రభాతవార్త.




ఈ రోజు ప్రగతి మండల సమాఖ్య ఆధ్వర్యంలో జరిగిన వివో అధ్యక్షుల సమావేశానికి ఈ జి ఎస్ ఏ పీ ఓ చంద్రకాంత్, ఏపిఎం ఈశ్వర్ హాజరయి,ఉపాధి హామీ పనులకు వేతన దారులు ఎక్కువ సంఖ్య లో హాజరయ్యే విధంగా ప్రతి వివో లీడర్ వారి గ్రూప్ లలో సభ్యులను మొబైలైజ్ చేయాలనీ అన్నారు.మహిళా సంఘాలు అన్ని ఉపాధి హామీ సిబ్బంది కి సహకరించి ప్రతి గ్రామ పంచాయితీలో (100) మంది పైగా వేతన దారులకు పనులు కల్పించేలా చూడాలని కోరటం జరిగింది.ఉపాధి హామీ పథకం లో పని చేస్తేనే వ్యక్తిగత పనులైన షెడ్స్, హార్టికల్చర్, ఇంకుడు గుంతలు, భూమి అభివృద్ధి పనులు వస్తాయని తెలపటం జరిగింది.అలాగే ప్రతి (40) మంది వేతన దారులకు ఒక వర్కింగ్ మేట్ ను నియమించుకోవాలని 50!! మహిళలు అందులో మెట్లుగా ఉండాలని తెలిపారు.మహిళా సంఘాల సభ్యులు గ్రామ పంచాయితీ సర్పంచ్, కార్యదర్శి, ఎఫ్ ఏ లు అందరూ కలిసి కట్టుగా వేతన దారుల సంఖ్య పెంచుటలో సహలరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షులు , కార్యదర్శి, కోశాధికారి రాధిక, శారదా, శిల్ప, సి సి లు సురేష్, నర్సయ్య, శ్రీలత వివిధ గ్రామాల వివో ప్రతినిధులు, ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఈజిఎస్ పనులు వేగవంతం చేయాలి

## లేబర్ రిపోర్టును పెంచాలి

## డి ఆర్ డి ఓ కే. నాగపద్మజ

గీసుగొండ ప్రభాతవార్త

ఈ రోజు గీసుగొండ గ్రామము లో కె.నాగ పద్మజ డి ఆర్ డి ఓ వరంగల్ ఆకస్మిక తణిఖీ చేశారు . ఈజీఎస్ పనులు వేగవంతం చేయాలని లేబర్ రిపోర్ట్ ను పెంచాలని పలు సూచనలు చేసారు. వివో ఏ ల ను ప్రతి మహిళా సంఘం నుండి ఉపాధి హామీ పనులకు అందరూ హాజరు అయ్యేలా చూడాలని అలాగే ప్రతి (40) మంది వేతన దారులకు ఒక వర్కింగ్ మేట్ ను పెట్టి వారి ద్వారా మొబైలైజ్ చేయాలనీ ప్రతి వేజ్ సీకర్స్



కు రూ.307/ పడేలా పనులు చేపించి గ్రామంలో ఎక్కువ శాతం ఉపాధి హామీ నిధులను ఖర్చు చేయాలని తెలిపారు. మండలంలో అన్ని గ్రామాలలో 150 మందికి పైగా డిమాండ్ పెట్టి 100 కు పైగా వేతన దారులతో పనులు జరిగేలా చూడాలని, పని ప్రదేశంలో నీడ, ప్రధమ చికిత్స, త్రాగు నీరు సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. ఈ విజిట్ లో చంద్రకాంత్ ఎపివో, శ్రీలత సి సి , సుష్మ టి ఏ పోలు రాజేంద్రప్రసాద్ పిఎస్ సురేష్ క్లస్టర్ టి ఏ , వివో ఏ లు, గ్రామ పంచాయితీ సిబ్బంది మేట్లు హాజరయినారు.

## జిల్లా కలెక్టరేట్‌పై కఠిన ఆంక్షలు..! అనుమతి లేనిదే అడుగుకూడా వేయలేరు..!!

**జనగామ, మే 5 ప్రభాతవార్త :**

జనగామ జిల్లా కలెక్టరేట్‌లో పరిపాలనకు కొత్త రూపం తీసుకొచ్చేలా కట్టుదిట్టమైన నిబంధనలు అమల్లోకి వచ్చాయి. కొత్తగా బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా తొలినుంచే క్రమశిక్షణ, పారదర్శకత, భద్రతకు ప్రాధాన్యంఇస్తూ వ్యవస్థను పటిష్టంచేసే దిశగా అడుగులు వేస్తున్నారు. ఇప్పటివరకు ఎవరైనా సులభంగా కలెక్టరేట్ ప్రాంగణంలోకి ప్రవేశించే పరిస్థితి ఉండగా, తాజాఆదేశాలతో ఆవ్యవస్థకు పూర్తిగా బ్రేక్ పడింది. ఇకపై గేటువద్దే తనిఖీలు నిర్వహిస్తూ, సందర్శకుల పూర్తివివరాలు నమోదుచేస్తున్న సెక్యూరిటీ సిబ్బంది, ఎవరిని కలవాలి..? ఏ శాఖకు వెళ్లాలి..? అనే విషయాలను స్పష్టంగా అడిగి తెలుసుకుంటున్నారు. సరైన సమాచారం



ఇవ్వనివారికి గేటువద్దే ఎంట్రీ నిరాకరిస్తున్నారు. సంబంధిత కార్యాలయాన్ని పేర్కొన్న తర్వాతే సందర్శకులకు ప్రత్యేక చీటీ జారీ చేస్తుండగా, అదే ఆధారంగా లోపలికి అనుమతి కల్పిస్తున్నారు. దీంతో కలెక్టరేట్‌లో అనవసరంగా తిరిగేవారి రాకపోకలకు గట్టి అడ్డుకట్ట పడింది. వాహనాల విషయంలో కూడా గణనీయమైన మార్పులు కనిపిస్తున్నాయి. అధికారుల ప్రత్యేక అనుమతి ఉన్న వాహనాలకు మాత్రమే గేటులోపలికి ప్రవేశం కల్పిస్తుండగా, మిగతా ప్రజలు తమ వాహనాలను బయటే నిలిపివేసి నడుచుకుంటూ వెళ్లాల్సి వస్తోంది. దీనివల్ల ప్రాంగణంలో ట్రాఫిక్ రద్దీ తగ్గడంతోపాటు భద్రతాపరమైన అంశాలు కూడా మెరుగుపడుతున్నాయని అధికారులు చెబుతున్నారు. ఈ నూతన విధానం అమలుతో కలెక్టరేట్‌లో క్రమబద్ధత పెరిగి, అధికారులు తమపనులను అంతరాయం లేకుండా నిర్వహించే అవకాశం ఏర్పడిందని సమాచారం. ముఖ్యంగా అనవసరంగా కార్యాలయాల వద్ద తిరుగుతూ సిబ్బందిని డిస్టర్బ్‌చేసే పరిస్థితులు తగ్గినట్టు తెలుస్తోంది. అయితే, ఈ కఠిన నిబంధనలపై ప్రజలనుంచి మిశ్రమ స్పందన వ్యక్తమవుతోంది. కొందరు ప్రజలు వ్యవస్థ బాగుపడటానికి ఇవి అవసరం" అని అభిప్రాయపడుతుండగా, మరికొందరు "చిన్నపనులకోసం కూడా ఎక్కువ సమయం పడుతోంది" అంటూ అసంతృప్తి వ్యక్తంచేస్తున్నారు. ఏదేమైనా, కొత్త కలెక్టర్ తీసుకున్న ఈ నిర్ణయాలు జనగామ కలెక్టరేట్‌లో పరిపాలన విధానంలో గణనీయమైన మార్పులకు నాంది పలుకుతుంది. భవిష్యత్తులో ఇవి ఎలా ప్రభావం చూపుతాయన్నది చూడాల్సి ఉంది.

## 10న జరిగే మోడి బహిరంగ సభను విజయవంతం చేయాలి

### హిందూ దేవుళ్లుపై కొండాసురేఖ వ్యాఖ్యలపట్ల ఖండన
### - మెదక్ ఎంపీ రఘునందన్‌రావు

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

కాంగ్రెస్ నాయకులు హిందూ దేవుళ్లపై వ్యాఖ్యలు చేసిన పశ్చిమ బెంగాల్, తమిళనాడు రాష్ట్రంలో ఏవిధంగా ఐతే ప్రజలు అక్కడ ప్రభుత్వానికి బుద్ధిచెప్పారో అదేగతి మీకు పడుతుందని మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్‌రావు తెలిపారు. జనగామ జిల్లా భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఈనెల 10వతేదీన జరిగే జనగ్రహసభకు ప్రధాని నరేంద్ర మోడీ విచ్చేస్తున్న సందర్భంగా మంగళవారం పార్టీ కార్యాలయంలో జిల్లాఅధ్యక్షులు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్‌రావు ముఖ్యఅతిథిగా విచ్చేసి కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు.



ఆయన మాట్లాడుతూ ఈరోజు దేవాదాయశాఖ మంత్రి కొండ సురేఖ హిందూ దేవుళ్ళపై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ఇకపై కాంగ్రెస్ నాయకులు హిందూదేవుళ్ళపై ఇలాంటి వ్యాఖ్యలుచేస్తే పశ్చిమబెంగాల్, తమిళనాడు రాష్ట్రంలో ఏవిధంగా అయితే ప్రజలు అక్కడ ప్రభుత్వానికి బుద్ధి చెప్పారో అదేగతి మీకు పడుతుందని హెచ్చరించారు. అదేవిధంగా ప్రధాని నరేంద్రమోడీ భారతదేశంలో తీసుకొస్తున్న సంస్కరణలపై ఆర్టికల్ 370, రామమందిరం, వివిధ సంక్షేమాపథకాలు చేపట్టారు. కేంద్రంలో మూడోసారి అధికారం చేపట్టిన తర్వాత మొదటిసారి మన తెలంగాణకు వస్తున్న భారతప్రధాని నరేంద్రమోడీ దాదాపు 7వేలకోట్ల అభివృద్ధి పనులు శంకుస్థాపన చేస్తున్నారని తెలియజేశారు. తెలంగాణలో భారతీయ జనతాపార్టీ అధికారంలో లక్ష్యంగా జరిగే ఈ భారీ బహిరంగ సభకు జనగామ నలుమూలల నుండి ఆత్యధికంగా కార్యకర్తలు ప్రజలు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి , మాజీమంత్రి గుండే విజయరామారావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు విద్యాసాగర్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు లేగ రామ్మోహన్‌రెడ్డి, ఉడుగుల రమేష్, సుభాష్, బల్ల శ్రీనివాస్, కొంతం శ్రీనివాస్, శివరాజ్ యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శులు భాగాల నవీన్‌రెడ్డి, తోకల ఉమారాణి, ఐలోని అంజిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు దండియాల లక్ష్మారెడ్డి, పల్లె కుమార్, ముత్యాలు, వివిధ మండల అధ్యక్షులు మోర్చాఅధ్యక్షులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాతను నట్టేట ముంచుతున్న కాంగ్రెస్ సర్కార్

**బచ్చన్నపేట, మే 5 ప్రభాతవార్త :**

అన్నం పెట్టే అన్నదాతను కాంగ్రెస్‌సర్కార్ నట్టేట ముంచుతోంది. ప్రజాపాలనపేరుతో గద్దెనెక్కిన ప్రభుత్వం, రైతుల పట్ల రాక్షసానందం పొందుతోందని బీఆర్ఎస్ నాయకులు ఆగ్రహం వ్యక్తంచేశారు. బచ్చన్నపేట మండలంలోని కొనుగోలుకేంద్రాల్లో పేరుకుపోయిన వడ్ల కుప్పలు, తరలింపులో జరుగుతున్న జాప్యాన్ని నిరసిస్తూ బచ్చన్నపేట చౌరస్తాలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో భారీధర్నా నిర్వహించారు. మండలంలోని ఐకేపీకేంద్రాల్లో రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన ధాన్యంరాశులుగా పోసి వారాలు గడుస్తున్నా, రైస్ మిల్లులకు తరలించడంలో అధికారులు, పాలకులు పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారని నాయకులు



మండిపడ్డారు. ఆకాశం మేఘావృతమై వర్షంవస్తుంటే రైతులు గుండెలు బాదుకుంటున్నా ఈ ప్రభుత్వానికి కనికరం కలగడం లేదని ధ్వజమెత్తారు. వరి అంటే ఉరి అనే చందంగా కాంగ్రెస్ పాలన సాగుతోందని ఎద్దేవా చేశారు. అరకొరగా తరలిస్తున్న ధాన్యానికి కూడా రైస్ మిల్లర్లు కామన్ పేరుతో భారీగా కోతలు విధిస్తూ రైతులను నిలువు దోపిడీ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. అధికారుల పర్యవేక్షణ లోపించడంతో మిల్లర్లు ఆడిందే ఆటగా మారిందని, రైతులకు న్యాయం చేయలేని ఈ ప్రభుత్వానికి అధికారంలో కొనసాగే హక్కులేదని విమర్శించారు. వెంటనే లారీల సంఖ్యను పెంచి, యుద్ధ ప్రాతిపదికన ధాన్యాన్ని మిల్లులకు తరలించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతుల పక్షాన పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఇర్రి రమణారెడ్డి, మాజీ సర్పంచ్ మల్లారెడ్డి, ఈదులకంటి ప్రతాపరెడ్డి, కొండి వెంకటరెడ్డి, పరుశరాములు, సిద్ధి రాంరెడ్డి, బొమ్మనే ఆంజనేయులు, భైర వెంకటేష్, ఆల్వాల ఎల్లయ్య, ప్రసాద్, అనిల్, కరుణాకర్, అంజయ్య, భాస్కర్, మధు, బాల్‌రెడ్డి, రమేష్, మల్లేశం, కామిని నారాయణరెడ్డి, కనకయ్య పాల్గొన్నారు. ---

## కాంగ్రెస్ జిల్లా సెక్రటరీ నరేష్‌కు సన్మానం

**బచ్చన్నపేట, మే 5 ప్రభాతవార్త :**

కాంగ్రెస్‌పార్టీ జిల్లా సెక్రెటరీగా నియమితులైన దాత్రపు నరేష్‌ను మంగళవారం జనగామ నియోజకవర్గ ఇన్‌చార్జి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలసి సన్మానించారు. కాంగ్రెస్‌పార్టీలో ఎటువంటి పదవులు ఆశించకుండా పార్టీబలోపేతానికి కృషి చేసిన కార్యకర్తను గుర్తించి జిల్లా సెక్రెటరీగా నియమించడంపై బచ్చన్నపేట మండల ప్రజలు, కార్యకర్తలు, నాయకులు హర్షంవ్యక్తం చేశారు. ఈ సందర్భంగా దాత్రపు నరేష్ మాట్లాడుతూ పదవులు ముఖ్యంకాదని, ప్రజాసేవే ముఖ్యమని తెలిపారు. పార్టీ తమ సేవలను గుర్తించి ఈ అవకాశం కల్పించినందుకు



జనగామ డీసీసీ అధ్యక్షురాలు లకావత్ ధన్వాంతి లక్ష్మీనారాయణ, నియోజకవర్గ ఇన్‌చార్జి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు కొమ్మూరి ప్రశాంత్‌రెడ్డిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇకపై పార్టీఆదేశాల మేరకు కార్యకర్తలు, నాయకులతో కలిసి ప్రతీకార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి కృషి చేస్తానని, పేద ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమపథకాలు అందేలా పనిచేస్తానని ఆయన స్పష్టంచేశారు.

# జనగామ వార్త



## రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి
### - జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా



**రఘునాథపల్లి, మే 5 ప్రభాతవార్త :**

కాంటాలు త్వరగాపూర్తిచేసి, ధాన్యంబస్తాలను లారీల ద్వారా సకాలంలో మిల్లులకు తరలించాలని జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా కేంద్ర నిర్వాహకులను అదేశించారు. మంగళవారం రఘునాథపల్లి మండలకేంద్ర పరిధిలో ఐకేపీ ధాన్యంకొనుగోలు కేంద్రం, కంచనపల్లి గ్రామపంచాయతీ పరిధిలోగల పీఏసీఎస్ ధ్యానం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా సందర్శించి ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ధాన్యంబస్తాల కాంటా ఎంత వేస్తున్నారు..? కేంద్రాలకు లారీలు సకాలంలో వస్తున్నాయా? తాడిపత్రిలు సరిపడా నిల్వలు ఉన్నాయా? అని కేంద్ర నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ధాన్యంకొనుగోలు ప్రక్రియలో ఎటువంటి అవాంతరాలు లేకుండా రైతులకు అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన గన్నీబ్యాగులు సమృద్ధిగా అందుబాటులో ఉండాలని, రవాణా ఏర్పాట్లు సక్రమంగా చేయాలని సూచించారు. రైతులు కేంద్రాలకు తీసుకొచ్చే ధాన్యాన్ని వెంటనే తూకంవేసి, ఆలస్యం లేకుండా, రైతులు వేచిచూసే పరిస్థితి రాకుండా కొనుగోలు చేయాలని ఆదేశించారు.

**- పీహెచ్‌సీ తనిఖీ..:**

రఘునాథపల్లి మండలకేంద్రంలో ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని మంగళవారం కలెక్టర్ సందర్శించి, ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఈ నేపథ్యంలో ఆరోగ్యకేంద్రంలో అందుతున్న వైద్యసేవలు, సిబ్బంది హాజరు, మందుల లభ్యత, పరిశుభ్రత, రోగులకు అందిస్తున్న సౌకర్యాలపై సమగ్రంగా పరిశీలించారు. ఆరోగ్యకేంద్రంలో చికిత్స కోసం వచ్చిన రోగులతో కలెక్టర్ నేరుగా మాట్లాడి వారి ఆరోగ్య సమస్యలను, క్షేమసమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. వైద్యసిబ్బంది సమయానికి హాజరు కావడం, రోగులకు నాణ్యమైన వైద్యసేవలు అందించడం అత్యంత ముఖ్యమని సూచించారు. అవసరమైన మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## ఘనంగా హనుమాన్ శోభాయాత్ర

**నర్మెట, మే 5 ప్రభాతవార్త :**



హనుమాన్ మాలధారణ స్వాముల రామనామంతో నర్మెట మండలకేంద్రం మార్మోగింది. మండల దీక్ష చేపట్టిన స్వాములు మంగళవారం ఉదయం పూజల అనంతరం పురవీధులలో కోలాటాలతో శోభాయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనంపై ఆంజనేయస్వామి భారీవిగ్రహాన్ని ఉంచి వాడవాడలా ఊరేగిస్తూ ప్రసాద వితరణలు చేశారు. కార్యక్రమంలో కొమురవెల్లి దేవస్థాన కమిటీ చైర్మన్ గంగం నరసింహారెడ్డి నర్మెట ఆంజనేయస్వామి ఆలయ కమిటీ అధ్యక్షుడు జంగిటి అంజయ్య, దీక్ష స్వాములు లక్ష్మయ్య, ప్రజ్ఞాపురం సత్యనారాయణ, అంజయ్య, చిర మైపాల్‌రెడ్డి, వంగ విక్రమ్, చిర్ర వెంకటరెడ్డి, ఎర్రబోయిన ఐలయ్య, పులి నందయ్య, ప్రజ్ఞాపురం మల్లేశం, భూక్య లక్ష్మణ్, రాపాక మహేష్, సంఘిరాజు మహేశ్వరం, రామకృష్ణ, పులి నవీన్, చిర్రాజిరెడ్డి, కొప్పుల రాజు, కరుణాకర్, చిరసాయిరెడ్డి, గౌతం, లోకేష్, అరవింద్, అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

# చివరి గింజ కొనే వరకు వదిలిపెట్టేది లేదు

## -నర్సంపేట మార్కెట్‌ను సందర్శించిన మంత్రి కేటీఆర్

నర్సంపేట, మే 5, ప్రభాతవార్త

మొక్కజొన్న రైతులు పండించిన పంటను చివరి గింజ కొనేంత వరకు ప్రభుత్వాన్ని వదిలేది లేదని గల్లపట్టి కొనేంత వరకు విడిచిపెట్టమని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ ఆరోపించారు. మంగళవారం పట్టణంలోని వ్యవసాయ మార్కెట్‌లో కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా పలువురు రైతులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులు తమ కష్టాలను కేటీఆర్‌తో చెప్పుకున్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి ప్రభుత్వం మొద్దు నిద్రలో ఉందని రైతుల సంక్షేమాన్ని గాలికి వదిలి పంట కొనుగోలు విషయంలో తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. నర్సంపేట మార్కెట్‌లో కనీస సౌకర్యాలు లేవని అధికారుల మధ్య సమన్వయం కొరవడిందన్నారు. ఇప్పటి వరకు మార్కెట్‌లో 600మంది రైతులకు టోకెన్లు ఇస్తే కనీసం 200 వందల మంది వద్ద కొనుగోలు చేయకపోవడం అధికారుల అసమర్థతకు అద్దం పడుతుందన్నారు. బార్దన్, సుతిల్, కాంటాలు వేసుకోవడం ఇలా ఎన్నో ఇబ్బందులు రైతులు ఎదుర్కొంటున్నారని కనీసం మార్కెట్‌లో మంచినీటి సౌకర్యం లేదని అన్నారు. వరంగల్‌లో నాలుగేండ్ల క్రితం రైతు డిక్లరేషన్ సభ పెట్టి రాహుల్‌గాంధీని తీసుకొచ్చిన రేవంత్‌రెడ్డి అధికారం చేపట్టాక రైతులకు కనీస సౌకర్యాలు కల్పించడంలో విఫలం అయ్యారన్నారు. ఏక కాలంలో రెండు లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి సాగ తీస్తున్నాడన్నారు. రైతు భరోసా ఇవ్వడంలో పూర్తిగా విఫలం అయ్యాడన్నారు. అన్ని పంటలకు బోనస్ ఇస్తామని చెప్పి మోసం చేశాడన్నారు. రైతు డిక్లరేషన్‌లో 34 హామీలు ఇచ్చి కనీసం మూడు హామీలను కూడా అమలు



చేయలేదన్నారు రేవంత్‌రెడ్డికి భూములు స్వాదీనం చేసుకొని డబ్బులు కూడబెట్టి డిల్లీకి మూటలు పంపడంలో ఉన్న శ్రద్ధ రైతులప లేదన్నారు.

బీఆర్ఎస్ ప్రభుత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా 7వేల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వెణువెంటనే కొనుగోలు చేపట్టామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో యూరియా బస్తాలు దొరకని పరిస్థితి ఉందని, కేసిఆర్ ప్రభుత్వంలో ఫోను కొడితే ఆటోవాలా వ్యవసాయ బావి వద్దకు తెచ్చే వెసులుబాటు ఉండేదన్నారు. రైతులు కరెంటు కష్టాలు, ఎరువుల కష్టాలు, పండించిన పంటను అమ్ముకోవాలంటే కష్టాలు ఎదుర్కొంటున్నారన్నారు. రాష్ట్ర సివిల్ సప్లయ్‌లో ముఖ్యమంత్రి సంబంధిత మంత్రి కుంబకోణం చేశారని ఇట్టి విషయమై స్థానిక మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆధారాలతో పాటు ఏడాదిన్నర క్రింద క్రితం సీబీఐకి ఈడీకి ఫిర్యాదు చేస్తే కనీసం పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. వ్యవసాయం పండుగ కావాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం పోవాల్సిందేనని బిఆర్ఎస్ హయాంలోనే రైతులు ఎంతో సు:ఖంగా ఉండేవారని అన్నారు. స్థానిక మార్కెట్‌లో లక్ష30వేల మొక్కజొన్న బస్తాలు ఉంటే వాటిని గోడాములకు తరళించే పరిస్థితి లేదని పైగా మార్కెట్ గేటు వద్ద నో ఎంట్రీ అని బోర్డు పెట్టి



తమ అసమర్థతను నిరూపించుకుంటున్నారన్నారు. రైతులు పండించిన మొక్కజొన్న పంటను బరాబర్ కొనుగోలు చేయాలని సివిల్ సప్లయ్‌లో జరిగిన కుంబకోణం వల్ల ఆ శాఖకు అప్పు దొరకక పోవడంతో మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేయడం కోసం రూ.22700కోట్ల అప్పులు తెచ్చాడన్నారు. రైతులు దిగాలు చెందకూడదని ప్రభుత్వం మెడలు వంచి గల్ల పట్టి కొనుగోలు చేయించే బాధ్యత బిఆర్ఎస్ పార్టీ తీసుకుంటుందన్నారు.

ఎద్దు ఏడ్చిన వ్యవసాయం, రైతు ఏడ్చిన రాజ్యం ఎప్పుడు బాగుపడదని రేవంత్ రెడ్డి ప్రభుత్వం వీరి కంట నీరు తెప్పించే విధంగా అసమర్థ పాలన చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం రైతు పండించిన పంటంత కొనుగోలు చేయాలని లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా మార్కెట్‌లను ద్రిగ్బందం చేసి ఆందోళన నిర్వహిస్తామన్నారు. ఆయనతో పాటు మాజీ మంత్రులు ఎర్రబెల్లి దయాకర్‌రావు, సత్యవతి రాథోడ్, మధుసూధనచారి, మాజీ ఎంపి మాలోతు కవిత, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి, చల్లా ధర్మారెడ్డి, నాయకులు ఏనుగు రాకేష్‌రెడ్డిలతో పాటు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ డ్రైవర్ శంకర్‌గౌడ్ కుటుంబానికి కేటీఆర్ పరామర్శ

## -ఐదు లక్షల ఆర్థిక సహాయం అందజేత

నర్సంపేట, మే 5, ప్రభాతవార్త

నర్సంపేట నియోజకవర్గం ముత్తోజిపేటలోని దివంగత ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ కుటుంబాన్ని మంగళవారం కేటీఆర్, బీఆర్ఎస్ ముఖ్య నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలో ఆనాడు కేసీఆర్ ప్రభుత్వంలో కార్మికుల న్యాయబద్ధమైన డిమాండ్లను కేబినెట్‌లో చర్చించి, తదనంతరం వారిని రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తూ ఆ సంస్థను ప్రభుత్వంలో విలీనం చేశాముకానీ, దురదృష్టవశాత్తు సంస్థ విలీనాన్ని కేబినెట్ ఆమోదించిన వెంటనే ఎన్నికలు రావడం, ఆ తర్వాత మేము ఓడిపోవడం, అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ కూడా స్పష్టమైన హామీ ఇచ్చింది. వెంటనే ఆర్టీసీని విలీనం చేయడంతో పాటు కార్మికులకు న్యాయం చేసే విధంగా పీఆర్సీ ఇవ్వడం, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించిన తర్వాత వచ్చే అన్ని హక్కులు కల్పిస్తామని వాగ్దానం చేసిందన్నారు. కానీ ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు గడిచినా, 100 రోజుల్లో చేస్తామని చెప్పిన పనిని చేయకపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ



కార్మికులు సమ్మెకు దిగారన్నారు.

ఆ సమ్మె సమయంలో నర్సంపేట డిపోకు చెందిన ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టాలని కోరుతూ ఆత్మహుతికి పాల్పడ్డారన్నారు. దురదృష్టవశాత్తు శంకర్ గౌడ్ మరణించిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా మా నాయకులు నర్సంపేటకు వచ్చి ఆ కుటుంబానికి అండగా నిలబడాలని ప్రయత్నిస్తే, మమ్మల్ని ఎక్కడికక్కడ అరెస్ట్ చేశారు. మా సుదర్శన్ రెడ్డిని అయితే అంత్యక్రియల రోజున 12 పోలీస్ స్టేషన్లకు తిప్పి, చివరకు ఖమ్మం జిల్లాలోకి తీసుకెళ్లి నిర్బంధించారన్నారు. ఇక్కడ కనీసం ఆ కుటుంబానికి న్యాయం చేస్తారా అంటే, ఈరోజు మేము వస్తున్నామని తెలిసి ప్రభుత్వం ప్రకటించిన 10 లక్షల రూపాయలు కూడా ఇన్ని రోజుల తర్వాత గుర్తొచ్చి ఇచ్చారన్నారు. మేము కూడా పార్టీ తరపున ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి అండగా ఉంటామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆర్టీసీ కార్మికులకు కూడా తప్పకుండా మద్దతుగా నిలుస్తామన్నారు. మా ప్రభుత్వంలోనే మిమ్మల్ని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించిన ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వం కానీ మా ప్రభుత్వం మారడంతో, ఈ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకోకపోవడం వల్లే ఈ పరిస్థితి వచ్చిందన్నారు. మీరు దయచేసి ధైర్యం కోల్పోకుండా అందరం కలిసికట్టుగా పోరాడాలన్నారు. మీకు న్యాయం జరిగే వరకు, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట నిలబెట్టుకునే వరకు మీ తరపున మేము గొంతు విప్పుతూనే ఉంటామన్నారు.

మీతో కలిసి నడుస్తామన్నారు. అయితే ఎవరూ శంకర్ గౌడ్ లాగా ప్రాణత్యాగాలు చేయవద్దని, మీ కుటుంబాలకు దుఃఖం మిగల్చవద్దని మనవి చేస్తున్నామన్నారు. ఇలాంటి సమయంలో రాజకీయాలు పక్కన పెట్టి అందరం కలిసి వారి కుటుంబానికి, అలాగే ఆర్టీసీ కార్మికులకు అండగా నిలుద్దామన్నారు. ఈ కార్యక్రమంలో కేటీఆర్ వెంట మండలి ప్రతిపక్ష నాయకుడు మధుసూదన చారి, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, సత్యవతి రాథోడ్, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి, చల్ల ధర్మారెడ్డి, మాజీ ఎంపీ మలోతు కవిత ఉన్నారు.

# నియోజకవర్గ కార్యకర్తల సమావేశం

నడిగూడెం, మే 5, ప్రభాతవార్త:

కోదాడ నియోజకవర్గ స్థాయి భారత రాష్ట్ర సమితి ముఖ్య కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం ఈనెల 7న కోదాడలో నిర్వహిస్తున్నట్లు బిఆర్ఎస్ అధ్యక్షుడు భోనగిరి ఉపేందర్ తెలిపారు. మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అధ్యక్షతన సమావేశం జరుగుతుందని, పార్టీ అగ్ర నేత మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు సమావేశానికి హాజరవుతున్నారని తెలిపారు.




## శంకర్‌గౌడ్ కుటుంబానికి పదిలక్షల చెక్కు అందజేత



నర్సంపేట, మే 5, ప్రభాతవార్త

ఇటీవల మృతిచెందిన ఆర్టీసి డ్రైవర్ శంకర్‌గౌడ్ కుటుంబానికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని మున్సిపల్ చైర్మన్ పెండెం లక్ష్మీ రామానంద్ అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం తరుపున అందించిన చెక్కును ఆర్డీవో ఉమారాణి, చైర్మన్‌ల చేతుల మీదుగా బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వం ఎల్లవేళలా శంకర్‌గౌడ్ కుటుంబానికి అండగా ఉంటుందని తెలిపారు. అదేవిధంగా శంకర్‌గౌడ్ కుమారుడు కోల హేంత్‌కు ఉద్యోగం ఇచ్చేందుకు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆర్టీసీ ఎండితో మాట్లాడటం జరిగిందని, ప్రభుత్వానికి లేక కూడా పంపించారన్నారు. అతి త్వరలో ఉదోనయగం ఇప్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కాంపెల్లి వీణవిజేందర్ రెడ్డి, 5వ వార్డు కౌన్సిలర్ పొన్నాల మనిషా ప్రకాష్, ఎన్ఎస్‌యూఐ టౌన్ అధ్యక్షులు కటారి ఉత్తమ్ కుమార్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మంద రాజు గౌడ్, సోషల్ మీడియా ఇన్చార్జ్ దేవోజు హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

## శాలివాహన సర్పంచ్‌ల ఫోరం అంధ్యక్షుడిగా రాజు




ఖానాపురం, మే 5, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర శాలివాహన సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడిగా ఖానాపురం మండలం రాగంపేట సర్పంచ్ ఎలగందుల రాజు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మంగళవారం బీసీ టైమ్స్ బీసీ సమాజ్ ఆధ్వర్యంలో హైదరాబాద్ రవీంద్రభారతిలో నిర్వహించిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర శాలివాహన సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడిగా రాజును నియమించారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ మాజీ డిజిపి పూర్ణ చందర్రావు సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిసి టైమ్స్ అండ్ బీసీ సమాజ్ వ్యవస్థాపక అధ్యక్షులు సూర్యారావు, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నుకోబడిన 94 మంది శాలివాహన సర్పంచ్లు హాజరయ్యారు.

## శ్రీలక్ష్మి నర్సింహా సిమెంట్ బ్రిక్స్‌ను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే

నెక్కొండ, మే 5, ప్రభాతవార్త



మండలంలోని సాయిరెడ్డిపల్లి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు బానోతు వెంకన్న నూతనంగా ఏర్పాటు చేసిన సిమెంట్ బ్రిక్స్‌ను నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర పీఆర్ ట్రిబ్యునల్ మెంబర్ గటిక అజయ్‌కుమార్, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంగని సూరయ్య, సీనియర్ నాయకులు కొమ్ము రమేష్‌యాదవ్, మాజీ ఎంపిపి జాటోతు రమేష్‌నాయక్, మాజీ వైస్ ఎంపిపి దొనికెనా సారంగపాణి, మండల నాయకులు కట్కూరి నరేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు సుబ్బారావు, శీలం వెంకన్న, దేవనబోయన వీరంభద్రం, కారింగుల వెంకన్న, మేకల వంశీ, మాతంగి రాజు, మేకల వెంకటనారాయణ, గ్రామ పార్టీ అధ్యక్షులు గాదె సందీప్, దోమల రాజు, మేడిద ప్రశాంత్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రేణుక ఎల్లమ్మ తల్లి కృపతో గౌడ కులస్తులంతా సుఖ సంతోషాలతో ఉండాలి

**బి జె పి రాష్ట్ర రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డాక్టర్ చందుపట్ల కీర్తి రెడ్డి సత్యపాల్ రెడ్డి**

**రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు**

**అంగరంగ వైభవంగా సాగుతున్న ఆలయ వార్షికోత్సవ వేడుకలు**

**చిట్యాల, మే 5 ప్రభాతవార్త:**

మండల కేంద్రంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో గత నాలుగు రోజులుగా కొనసాగుతున్న రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయ 5వ వార్షికోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. గౌడ సంఘం కులస్తులంతా



రేణుక ఎల్లమ్మ తల్లికి నాలుగు రోజులపాటు హోమ పూజాది, కార్యక్రమాలు వివిధ రకాలలో కొనసాగిస్తున్నారు. తల్లి ఆశీస్సులతో కుటుంబాలు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షి ంచారు. ఇది ఇలా కొనసాగుతుండగా మంగళవారం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు, నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ చందుపట్ల కీర్తి రెడ్డి సత్యపాల్ రెడ్డి దంపతులు హాజరయ్యారు. ఈ సందర్భంగా గౌడ సంఘం అధ్యక్షుడు బుర్ర లక్ష్మణ్ గౌడ్ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు కీర్తి రెడ్డి దంపతులకు ఘన స్వాగతం పలికారు. కీర్తి రెడ్డి దంపతులు రేణుక ఎల్లమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కీర్తి రెడ్డి మాట్లాడుతూ గౌడ కులస్తులు రేణుక ఎల్లమ్మ తల్లి వార్షికోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకోవడం అభినందనీయమన్నారు. తల్లి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షి ంచారు. గౌడ కులస్తుల ఆరాధ్య దైవమైన రేణుక ఎల్లమ్మ తల్లి కృపతో గౌడ కుటుంబాలు సుఖసంతోషాలతో , ఆయురారోగ్యాలతో విరాజిల్లాలని అన్నారు. అనంతరం కమిటీ అధ్యక్షుడు బుర్ర లక్ష్మణ్ గౌడ్ ఆధ్వర్యంలో కీర్తి రెడ్డి దంపతులను శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో గౌడ సంఘం ఉపాధ్యక్షుడు పెరుమాండ్ల రాజు, బుర్ర రాజ్ కుమార్, గుర్రపు రాజు, బుర్ర నరేష్, అందాల పెల్లి శ్రీనివాస్, బిజెపి మండల అధ్యక్షులు బుర్ర వెంకటేష్ గౌడ్ ,మండల ప్రధాన కార్యదర్శి మైదం శ్రీకాంత్, చింతల రాజేందర్, వల్లాల ప్రవీణ్ కుమార్ ,గుండా మణికుమార్, కేం సారపు ప్రభాకర్, పెరుమాండ్ల రాజు, బుర్ర రాహుల్, బుర్ర తిరుపతి, పాల్గొన్నారు.

# రైతును రాజు చేయడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్టాళ్ల పరిశీలన**

**చిట్యాల, మే 5 ప్రభాతవార్త:**

రైతును రాజు చేయడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు స్పష్టం చేశారు. ప్రజా పాలనప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మండలంలోని జూకల్ బి ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్ లో ఉద్యాన వన శాఖ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లాస్థాయి రైతు సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరయ్యారు. సమావేశానికి ముందు ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్టాళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనలో వ్యవసాయం దండగ అనే నినాదం ఉండేదని, దానిని సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం వ్యవసాయం దండగ అనే నినాదాన్ని తొలగించి, రైతును రాజు చేసి వ్యవసాయం పండగ అనే



నినాదాన్ని చాటారని పేర్కొన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా రైతులు వంట మార్పిడి పద్ధతులను అవలంబించి అధిక దిగుబడులు పొందాలని సూచించారు. రైతులు ప్రత్యేకంగా ఉద్యానవన పంటలైన కూరగాయల సాగు, ఆయిల్ ఫామ్ సాగును పెంచుకోవాలని సూచించారు. ఉద్యానవన పంటల సాగుతో రైతుల ఆదాయం పెరిగి ఆర్థికంగా బలపడతారని చెప్పారు. రైతులు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సదస్సులో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాడి బాపూరావు, డి సి ఓ వాల్యా నాయక్, ఉద్యానవన శాఖ అధికారి ఏ సునీల్ , ఏడిఏ రమేష్, మార్కెట్ చైర్ పర్సన్ గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ, తహసిల్దార్ వసంతరావు, ఎంపీడీవో జయశ్రీ, జైన్ డ్రిప్స్ కంపెనీ కోఆర్డినేటర్ భవాని ప్రసాద్, ఆయిల్ పంప్ కంపెనీ జనరల్ మేనేజర్ వాసు, మహాదేవపూర్ ఉద్యానవన శాఖ అధికారిని మణి, డ్రిప్ కంపెనీ ప్రతినిధులు రాజు, శ్యామ్ , మూర్తి, రాజేందర్ , నరేష్ , తిరుపతి, పూర్ణచందర్ , మార్కెట్ కార్యదర్శి షరీఫ్, ఏవో శ్రీనివాస్ రెడ్డి, ఏడు మండలాల వ్యవసాయ శాఖ అధికారులు, విస్తరణ అధికారులు, ఉద్యానవన శాఖ విస్తరణాధికారులు, రైతులు, కాల్వపల్లి సర్పంచ్ పులి అంజిరెడ్డి, గుంటూరు పల్లి సర్పంచ్ నాగమల్లేశ్వరరావు, జూకల్ సర్పంచ్ ఎలగొండ సంధ్యారాణి తిరుపతి, చల్లగ రిగ సర్పంచ్ జంపయ్య , ఏలేటి రామయ్య పల్లి సర్పంచ్ కొడాలి అశోక్, నవాబుపేట సర్పంచ్ రవి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం రైతులకు మంజూరైన డ్రిప్ మంజూరు పత్రాలను ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు.

# గ్రామ సమస్యలపై సర్పంచ్, పాలకవర్గం నిర్లక్ష్యం.....!?

**వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్...!**

**కాటారం, మే 5, ప్రభాతవార్త**

కాటారం మండలంలోని నస్తుర్ పల్లి సర్పంచ్, పాలకవర్గం నిర్లక్ష్యం పట్ల ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని మాజీ సర్పంచ్ నిట్టూరి శేఖర్ మంగళవారం ప్రకటనలో ఆరోపించారు. పాలకవర్గం బాధ్యతలు చేపట్టినప్పటి నుండి గ్రామానికి అవసరమైన కనీస ప్రాథమిక సౌకర్యాలపై కూడా ఎటువంటి శ్రద్ధ చూపలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా డ్రైనేజ్ శుభ్రపరిచే పనులు, చెట్ల తొలగింపు, ట్రాక్టర్ నిర్వహణ వంటి కీలక అంశాలు ఇప్పటివరకు చేపట్టకపోవడంతో గ్రామంలో అసంతృప్తి రోజురోజుకూ పెరుగుతోందని ఆరోపించారు. గ్రామంలో డ్రైనేజ్ వ్యవస్థను శుభ్రం చేయకపోవడం వల్ల చెత్త పేరుకుపోయి దుర్వాసన వ్యాపిస్తోందని, దోమల బెడద అధికమై ప్రజల ఆరోగ్యానికి ప్రమాదం ఏర్పడిందని ఆరోపణలు వెలువెత్తుతున్నాయి.



వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో ఈ సమస్య మరింత తీవ్రమయ్యే అవకాశం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ శుభ్రతపై తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అలాగే ట్రాక్టర్ పనులు నిలిచిపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గ్రామస్థులు పేర్కొన్నారు. వ్యవసాయ పనులకు అవసరమైన సహాయం సకాలంలో అందకపోవడంతో పంట పనులు ఆలస్యమవుతున్నాయని, ఇది తమ జీవనోపాధిపై ప్రభావం చూపుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ అభివృద్ధి కోసం కేటాయించిన నిధులను సక్రమంగా వినియోగించక పోవడంపైనా ప్రజలు ప్రశ్నలు లేవనెత్తుతున్న ట్లు ఆరోపిస్తున్నారు. గ్రామ ప్రజలు సర్పంచ్, పాలకవర్గం పనితీరుపై తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నారు. గ్రామ సమస్యలను పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, అభివృద్ధి పనులు పూర్తిగా నిలిచిపోయాయని వారు ఆరోపిస్తున్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో విఫలమైన సర్పంచ్, పాలకవర్గం పదవిని స్వచ్ఛందంగా వదిలివేయాలని కొందరు గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నట్లు పేర్కొన్నారు.



జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# ఘనంగా మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి జన్మదిన వేడుకలు

**చిట్యాల, మే 5 ప్రభాతవార్త:**



మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి జన్మదిన వేడుకలను బి ఆర్ ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం అంబేద్కర్ సెంటర్ వద్ద ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల పార్టీ అధ్యక్షుడు అల్లం రవీందర్, మాజీ జెడ్పిటిసి గొర్రె సాగర్ లు హాజరై మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేసినట్లు చెప్పారు. రాష్ట్రంలో రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని జోష్యం చెప్పారు. తమ నేత గండ్ర వెంకట రమణారెడ్డి ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షి ంచారు. కార్యక్రమంలో యూత్ మండల అధ్యక్షుడు తౌకం నవీన్, టౌన్ అధ్యక్షుడు బుర్ర శ్రీధర్, మండల ప్రధాన కార్యదర్శులు మడికొండ రవీందర్రావు, ఏరుకొండ రాజేందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ పిట్ట సురేష్ బాబు ,పిఏసిఎస్ మాజీ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి, నాయకులు పాండ్రాల వీరస్వామి, పెరుమాండ్ల రవీందర్, జంబల చంద్రమౌళి ,సాద మల్లయ్య, దామెర రాజు, చందు, కైలాపూర్ సర్పంచ్ కొడారి ఓదెలు, వేముల హరీష్, దామర బోయిన నారాయణరావు, జెట్టి కుమార్, చేరి రవీందర్, ముడుతన పెల్లి రాజు, మెడిపెల్లి శ్రీనివాస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తాటిచెట్టు పై నుండి పడి వ్యక్తి మృతి

**మొగుళ్లపల్లి, మే 05, ప్రభాత వార్త:**



ప్రమాదవశత్తు తాటిచెట్టుపై నుండి గీత కార్మికుడు మృతిచెందిన సంఘటన జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని పిడిసిల్ల గ్రామంలో సోమవారం రాత్రి చోటుచేసుకుంది. గ్రామస్థుల కథనం ప్రకారం పిడిసిల్ల గ్రామానికి చెందిన నేరెళ్ల మొగిలి (50) కులవృత్తిలో భాగంగా తాటిచెట్టు ఎక్కుతున్న క్రమంలో మోకుజారి కింద పడిపోవడంతో తీవ్ర గాయాలైయి అక్కడిక్కడే మృతిచెందాడు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మొగిలి కుటుంబానికి 10 లక్షల రూపాయల ఎక్స్రేషియా అందించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# నేరెళ్ల మొగిలి కుటుంబాన్ని పరామర్శ

**మొగుళ్లపల్లి, మే 05, ప్రభాత వార్త:**

స్థానిక పోలీస్ స్టేషన్లో వాహనానికి డ్రైవర్ గా పనిచేస్తున్న నేరెళ్ల వెంకటేష్ తండ్రి నేరెళ్ల మొగిలి నిన్న రాత్రి తాటి చెట్టు పై నుండి జారిపడి మృతి చెందిన విషయం తెలుసుకున్న ఘనపురం ఎస్ఐ బి.అశోక్ పిడిసిల్ల గ్రామానికి చేరుకొని మొగిలి మృతి దేహాన్ని సందర్శించి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఐదువేల ఆర్థిక సాయం చేసి అందించారు .ఆయన వెంట చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎండి రఫీ, మొగుళ్లపల్లి మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నిమ్మల సారయ్య, రేషన్ డీలర్ల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నిమ్మల భద్రయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నరసయ్య పాల్గొన్నారు.



# పంటమార్పిడి ద్వారా అధిక లాభాలు

**మహబూబాబాద్ టౌన్,మే5,ప్రభాతవార్త:**

పంట మార్పిడి, ప్రత్యమ్నాయ పంటల సాగు ద్వారా రైతులు అధిక లాభాలు పొందవచ్చని మహబూబాబాద్ జిల్లా వ్యవసాయ అధికారిణి సరిత, పట్టుపరిశ్రమ, ఉద్యానవన శాఖ అధికారి జీనుగు మరియన్న తెలిపారు. ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మంగళవారం జిల్లా గిరిజన భవన్‌లో ఏర్పాటు చేసిన సదస్సులో వారు మాట్లాడుతూ మార్కెట్ డిమాండ్ ఉన్న పంటలు సాగుచేయాలని, రోగ నిరోదక శక్తికి, ఆరోగ్యంగా ఉండటానికి పోషకాలు అందించే పండ్లతోటలు జామ, నిమ్మ, అరటి, బొప్పాయి, సీతాఫలం, పనస, నేరేడు, అవకాడో, ఫ్యాషన్ ఫ్రూట్, కూరగాయాలు, ఆకుకూరలు, మునగ,



మొదలైనవి సాగుచేయాలని రైతులకు సూచించారు. ప్రతి రైతు పొలం గట్ల మీద, పొలం చుట్టూ, పెరట్లో, ఆయిల్‌ఫామ్, పండ్ల తోటలలో అంతర పంటలుగా, డాబాల మీద, ఇంటి ముంగిట రోజువారి కూరగాయా సాగులో మేలైన యాజమాన్య పద్ధతులు నూతన రకాల సాగులో ప్రో ట్రే లో నారు పెంపకం, ఎత్తుమడులు, మల్చింగ్, బిందు సేద్యం, ఫర్టిగేషన్, వేపపిండి, ఆముదం పిండి వాడకం, వెననూనె పిచికారి చేయడం, పసుపు రంగు అట్టల వాడకం, సిఫారసు చేసిన ఎరువులు వాడటం, పందిరిపై కూరగాయాల సాగు, ట్రెల్లిస్ మెథడ్‌లో టామాటా సాగు మొదలైన పద్ధతులు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గుగులోతు జ్యోతి, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ మదన్ గోపాల్‌లోయా, జిల్లా సహకార అధికారి వెంకటేశ్వర్లు, కిరణ్‌కుమార్, ఏడిఏ శ్రీనివాసరావు, దిలీప్, ఆయిల్ ఫామ్ కౌన్సిల్ సభ్యులు వల్లూరి కృష్ణారెడ్డి, అభ్యుదయ రైతు యాకుబ్‌రెడ్డి, ఉపేందర్ రెడ్డి, పార్థసారథిరెడ్డి, శాంతిప్రియదర్శిని, తిరుపతిరెడ్డి, మాలిక్, రాజు, ఏఈవోలు పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు



## సింగారంలో అంబేద్కర్ విగ్రహం ద్వసం రాజకీయ కక్షేనా..!

**-ఆకతాయిల పనేనా..!**

**బయ్యారం,మే5,ప్రభాతవార్త:**

బయ్యారం మండలం సింగారం గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి సోమవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు నష్టం చేయడం గ్రామంలో తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసింది. ఈ ఘటనపై దళిత సంఘాలు, రాజకీయ పార్టీలు తీవ్ర ఆందోళన తెలుపుతున్నాయి. అంబేద్కర్ విగ్రహం ద్వంసం వెనుక పెద్ద రాజకీయ కుట్ర ఉందని, ప్రజల మధ్య విబేదాలు సృష్టించేందుకు కొందరు కావాలనే ఇటువంటి చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపణలు వస్తున్నాయి. గ్రామంలో అంబేద్కర్ విగ్రహం ద్వంసం కుట్ర వెనుక ఎస్సీ సామాజిక వర్గాలను రెచ్చగొట్టి రాజకీయ ప్రయోజనాలు పొందాలని చూస్తున్న శక్తులు ఉన్నాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అంబేద్కర్ విగ్రహాన్ని ద్వంసం చేసిన వారిని కఠినంగా శిక్షించాలని దళిత సంఘాలు పోలీస్ వారిని కోరుతున్నారు. ఈ ఘటనపై సీఐ రవీందర్‌ను వివరణ కోరగా నిందితులను పట్టుకునేందుకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని త్వరలోనే నిందితులను పట్టుకొని చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. విగ్రహం ద్వంసం ద్వారా సామాజిక ఐక్యతను దెబ్బతీసే ప్రయత్నం జరుగుతుందని ఇది రాజ్యాంగ నిర్మాతను అవమానపరుచడమేనని పలువురు నాయకులు ఆరోపిస్తున్నారు. రాజకీయ లబ్ధికోసం ఇలాంటి సున్నితమైన అంశాలను వాడుకుంటున్నారనే ఆరోపణల నేపథ్యంలో నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీస్‌శాఖను ప్రజలు కోరుతున్నారు.

## సాగునీటి పనుల్లో వేగం పెంచాలి

**మరిపెడ,మే5,ప్రభాతవార్త:**



డోర్నకల్ నియోజకవర్గంలో సాగునీటి ప్రాజెక్టుల పనులను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తిచేయాలని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోతు రామచంద్రునాయక్ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లాకేంద్రంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన ఈ సూచనలు చేశారు. ఈ సమావేశానికి ఇరిగేషన్ శాఖకు చెందిన సూపరింటెండెంట్ ఇంజనీర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఏడు మండలాల డివిజనల్ ఇంజనీర్లు, అసిస్టెంట్ ఇంజనీర్లు హాజరైయ్యార. ఈ సందర్భంగా క్షేత్రస్థాయిలో జరుగుతున్న పనుల పరిస్థితిని తెలుసుకొని ఆలస్యానికి కారణాలను అధికారులను అడిగి తెలుసుకొని నియోజకవర్గంలో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులకు గల సమస్యలను పరిష్కరించ పనులను ప్రారంభించాలని ఆదేశించారు. మంజూరైన నిధులు సక్రమంగా వినియోగిస్తూ పనఉల్లో నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. రైతులకు సమయానికి సాగునీరు అందేలా చెరువుల పునరుద్ధరణ, కాలువల మారమత్తు పనులను ప్రాధాన్యంగా చేపట్టాలన్నారు. పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదన్నారు. నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో ఏ ఒక్క గ్రామంలో సాగునీటి సమస్య ఉండకూడదని అధికారులు నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ కొనసాగించాలన్నారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ డివిజనల్ ఇంజనీర్లు, అసిస్టెంట్ ఇంజనీర్లు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ ఇంచార్జ్ అదనపు కలెక్టర్‌గా పురుషోత్తం

**మహబూబాబాద్ టౌన్,మే5,ప్రభాతవార్త:**

మహబూబాబాద్ జిల్లాకు ఇంచార్జ్ అధనపు కలెక్టర్‌గా పురుషోత్తం, జిల్లా నూతన విద్యాశాఖ అధికారిగా ఏ.సత్యనారాయణ మూర్తి బాధ్యతలు చేపట్టగా మంగళవారం టిఎన్‌జివోస్ జెఏసి చైర్మన్ వడ్డెబోయిన శ్రీనివాస్ వారిని మర్యాదపూర్వకంగా కలసి శాలువాతో సత్కరించిన పూలబొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట రోహిత్, గణేష్, ముజాహిద్‌అలీ తదితరులు ఉన్నారు.



## అంబేద్కర్ విగ్రహం ద్వంసం చేసిన వారిని అరెస్ట్ చేయాలి

**బయ్యారం,మే5,ప్రభాతవార్త:**



మండలంలోని సింగారం గ్రామపంచాయతీలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్నిఇ సోమవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు ద్వసంచేయడం హేయమైన చర్య అని బీజేపీ మండల కార్యదర్శి తుమ్మల శ్రీనివాస్ తీవ్రంగా ఖండించారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహాన్ని రాజకీయ కక్షతో ఉద్దేశ్య పూర్వకంగానే ద్వంసం చేశారని ఆరోపించారు. ఇలాంటి చర్యలు సమాజంలో ఐక్యతను దెబ్బతీస్తాయని ఆందోళన వ్యక్తం చేస్తూ వెంటనే బాధ్యులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని తుమ్మల శ్రీనివాస్ డిమాండ్ చేశారు.

## బీజేపీలో చేరిన కాంగ్రెస్ మాజీ జిల్లా జాయింట్ సెక్రటరీ

**-సూర్నేని రాము**

**మహబూబాబాద్ టౌన్,మే5,ప్రభాతవార్త:**



మహబూబాబాద్ కాంగ్రెస్ మాజి జిల్లా జాయింట్ సెక్రటరీ సూర్నేని రాము బీజెపి పార్టీలో చేరారు. ఈ మేరకు మంగళవారం పార్టీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు వల్లబు వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కళ్యాణ్ నాయక్, మేదక్ ఎంపి రఘునందన్ సమయంలో బీజెపిలో చేరగా పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్రమోడీ దేశంలో చేస్తున్న అభివద్ధిని చూసి బీజెపి పార్టీకి ఆకిర్షతులై బీజెపీ తీర్థం పుచ్చుకున్నట్లు తెలిపారు. బీజెపి పార్టీని గ్రామగ్రామన తీసుకెళ్లడానికి కృషిచేస్తానని తెలిపారు. సర్నేని రాముతో పాటు 60మంది పార్టీలో చేరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో లింగాల సుధీర్‌రెడ్డి, రామచంద్రరావు, శ్యాంసుందర్, అశోక్, చీకమటి మహేష్, మదన్, దార ఇందు భారతి, పద్మ, రేష్మ, వార్డు కౌన్సిలర్ శ్రీదేవిబాలు నాయక్, శ్యాంప్రసాద్, శ్రీకాంత్, శైలజ తదితరులు పాల్గొన్నారు.

## హన్మంతరావును కలసిన ఎం.డి అరుణ్

**మహబూబాబాద్ టౌన్,మే5,ప్రభాతవార్త:**



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ పీసీసీ అధ్యక్షుడు, మాజీ రాజ్యసభ సభ్యులు వి.హన్మంత రావు ఇటీవల బీసీ సంక్షేమ సంఘం సలహాదారునిగా నియామకమైయ్యారు. ఈ మేరకు మంగళవారం మహబూబాబాద్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎం.డి అరుణ్ మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపారు.

## సింగారంలో అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ

**-డిఎస్పి తిరుపతి రావు**

**బయ్యారం,మే5,ప్రభాతవార్త:**



మండలంలోని సింగారం గ్రామంలో సోమవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహాన్ని ద్వంసం చేయడంతో హుటాహుటినా సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా అంబేద్కర్ విగ్రహానికి జరిగిన నష్టాన్ని గ్రహించిన గార్ల,బయ్యారం సీఐ రవీందం, ఎస్సై ప్రశాంత్‌బాబు ఆధ్వర్యంలో గ్రామస్థులతో మాట్లాడి ద్వంసమైన విగ్రహ స్థానంలో బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని మహబూబాబాద్ డిఎస్పి తిరుపతిరావు చేతుల మీదుగా మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ జిల్లా ఎస్పీ శబరీష్ ఆదేశాల మేరకు విగ్రహాన్ని పునప్రతిష్టించినట్లు తెలిపారు. ప్రశాంతంగా ఉన్న గ్రామంలో అలజడి సృష్టించాలని ఎవరో కావాలనే అంబేద్కర్ విగ్రహాన్ని ద్వసం చేశారని నిందితులను వదిలే ప్రసక్తే లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పి శ్రీనివాసరావు, పోలీస్ సిబ్బంది మోహన్, సుబ్రహ్మాణం, కోటేష్, విజయ్, మహేందర్ రెడ్డి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మెగా రైతు మేళా సదస్సుకు బయలుదేరిన రైతులు

**మహబూబాబాద్ రూరల్,మే5,ప్రభాతవార్త:**



వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 5 నుండి 7వరకు హన్మకొండలో జరిగే మెగా రైతుమేళా సదస్సులో భాగంగా జిల్లాలోని సీరోలు నుండి రైతులు సదస్సుకు బస్సులో బయలుదేరారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి సరిత మంగళవారం జెండా ఊపి బస్సును ప్రారంభించారు.

# ప్రతీ ఒక్కరూ జనాభా లెక్కల స్వీయ నమోదు చేసుకోవాలి

### ప్రజలకు ఇనుగుర్తి

### ఎమ్మార్వో శ్రీనివాసులు పిలుపు

ఇనుగుర్తి, మే 5, ప్రభాతవార్త:

ప్రతి ఒక్కరూ తమ కుటుంబ జనాభా వివరాలను స్వయంగా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని ఇనుగుర్తి మండల రెవెన్యూ అధికారి శ్రీనివాసులు ఒక ప్రకటనలో కోరారు. ఏప్రిల్ 26న ప్రారంభమైన ఈ స్వీయ నమోదు ప్రక్రియ మే 10వ తేదీ వరకు కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. గతంలో జనాభా లెక్కల నమోదు కోసం అధికారులు ఇంటికి వచ్చే వరకు వేచి చూడాల్సి వచ్చేదని, కానీ ఇప్పుడు సాంకేతికతను వినియోగించుకుని ప్రజలే తమ వివరాలను ప్రభుత్వ అధికారిక పోర్టల్ లేదా మొబైల్ యాప్ ద్వారా నమోదు చేసుకునే అద్భుతమైన సౌకర్యం అందుబాటులోకి వచ్చిందని ఆయన వివరించారు. ఈ నూతన విధానం ద్వారా సమయం ఆదా అవ్వడమే కాకుండా, మన వివరాలను మనమే స్వయంగా నమోదు చేయడం వల్ల ఎలాంటి తప్పులు దొర్లే అవకాశం ఉండదని ఆయన తెలిపారు.



కుటుంబ సభ్యుల ఆధార్ కార్డులు, జనన తేదీ తదితర ప్రాథమిక వివరాలను దగ్గర ఉంచుకుని స్మార్ట్‌ఫోన్ లేదా సమీపంలోని ఇంటర్నెట్ కేంద్రాల ద్వారా సులభంగా ఈ ప్రక్రియను పూర్తి చేయవచ్చన్నారు. వివరాలు గోప్యంగా మరియు సురక్షితంగా ఉంటాయని స్పష్టం చేశారు. ఇనుగుర్తి మండలంలోని ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ప్రభుత్వానికి సహకరించాలని ఎమ్మార్వో సూచించారు. ముఖ్యంగా విద్యావంతులైన యువత తమ కుటుంబ వివరాలను నమోదు చేయడంతో పాటు, సాంకేతిక పరిజ్ఞానం లేని వృద్ధులకు, ఇరుగుపొరుగు వారికి కూడా సహాయం చేయాలని కోరారు. మే 10వ తేదీ లోపు ఈ ప్రక్రియ వంద శాతం పూర్తయ్యేలా మండల ప్రజలు చొరవ చూపాలని, స్వీయ నమోదు ద్వారా డిజిటల్ ఇండియాలో భాగస్వాములు కావాలని ఆయన ఆ ప్రకటనలో పిలుపునిచ్చారు.

# తొర్రూరు వార్త

## ఉరి వేసుకొని వ్యక్తి మృతి

నెల్లికుదురు మే 5 ప్రభాతవార్త :



తాగిన మైకంలో ఇంటి ఆవరణలో ఉన్న లెట్రిన్ గదిలో ఉరివేసుకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని నైనాల గ్రామంలో చోటుచేసుకుంది స్థానిక ఎస్సై చిర్ర రమేష్ బాబు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి మాదారపు రాములు ( 55) తండ్రి ముత్తయ్య వృత్తి తాపీ మేస్త్రి మంగళవారం మధ్యాహ్నం 2:30 గంటల ప్రాంతంలో తాగిన మైకంలో లెట్రిన్ లో ఉన్న రాడ్డుకు ఉరివేసుకొని మృతి చెందాడని మృతుని భార్య వెంకటమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు

## అవగాహనతోనే ప్రమాదాల నివారణ

### ఏఈ పాండు నాయక్

నర్సింహులపేట,మే05 ప్రభాతవార్త



అవగాహనతోనే విద్యుత్ ప్రమాదాలను నివారించవచ్చునని మండల విద్యుత్ అధికారి పాండు మంగళవారం అన్నారు.మండల విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో నర్సింహులపేట మండల కేంద్రంలో మే 1 నుంచి 7వ తేది వరకు విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో భద్రతా వారోత్సవాలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా విద్యుత్ భద్రత, ప్రమాదాల నివారణ గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఇళ్లలో వాడే విద్యుత్ వైరింగ్ నాణ్యమైనది వాడాలని,నాసిరకం విద్యుత్ పరికరాలు ఉపయోగించడం వలన ప్రమాదాలు సంభవిస్తాయని,రైతుల మోటార్ల వద్ద కూడా తరుచుగా విద్యుత్ ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయని ఐఎస్ఐ మార్కు ఉన్న ఫ్యూఫిజులు వాడాలని సూచించారు.నాణ్యమైన విద్యుత్ వైర్లను వాడి ప్రమాదాల నివారణకు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో లైన్ మెన్ చలమయ్య,సిబ్బంది సుధాకర్,అశోక్,నాగేష్,వెంకన్న,రఫీ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ సహకారంతో మండలాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతాం

### మండల యూత్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు శ్రీకాంత్

నర్సింహులపేట మే 5 ప్రభాతవార్త

డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ సాకారంతో మండలాన్ని ఆదర్శ మండలంగా తీర్చిదిద్దామని కాంగ్రెస్ పార్టీ యూత్ మండల ఉపాధ్యక్షుడు ఒరుగంటి శ్రీకాంత్ రజక అన్నారు. మంగళవారం మండలంలోని కౌసల్యదేవిపల్లి గ్రామంలో ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ డాక్టర్ ప్రమీల జన్మదిన మరియు వివాహ వేడుకల సందర్భంగా గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను నిర్వహించి అనంతరం గ్రామపంచాయతీ సిబ్బందిని సన్మానించారు ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు రాస మల్ల మల్లేష్ యాదవ్ మాజీ వార్డ్ నెంబర్ ఇందిరమ్మ కమిటీ నెంబర్ అన్నంగి నరేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాయపాటి నరసింహారెడ్డి లింగారెడ్డి సీతారాం రెడ్డి విద్యాకర్ లాలు బద్రు కృష్ణ రమేష్ శీను మహేష్ నరేష్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.



## పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ చారిత్రక విజయం

### ఇనుగుర్తిలో మిన్నంటిన సంబరాలు

ఇనుగుర్తి, మే 6, ప్రభాతవార్త:



పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ సాధించిన అపూర్వ ఘన విజయానికి గాను ఇనుగుర్తి మండల కేంద్రంలో బీజేపీ శ్రేణులు భారీ ఎత్తున విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఒద్దిరాజు రామచంద్రరావు, మండల అధ్యక్షుడు దుంపల సందీప్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొని ఒకరికొకరు స్వీట్లు పంచుకుని, బాణాసంచా కాల్చి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. జై శ్రీరామ్, భారత్ మాతా కీ జై నినాదాలతో మండల కేంద్రం హోరెత్తింది. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ పశ్చిమ బెంగాల్‌లో కమలం వికసించడం దేశ రాజకీయాల్లో ఒక నూతన అధ్యాయానికి నాంది అని, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అందిస్తున్న సుపరిపాలన, అభివృద్ధి కార్యక్రమాలకు అక్కడి ప్రజలు బ్రహ్మరథం పట్టారని కొనియాడారు. నాయకులు, కార్యకర్తల అలుపెరగని కృషితోనే ఈ చారిత్రక ఘన విజయం సాధ్యమైందని స్పష్టం చేశారు. ఇదే ఉత్సాహంతో రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో కూడా అధికారంలోకి వచ్చి బీజేపీ జెండా ఎగరడం ఖాయమని వారు ధీమా వ్యక్తం చేశారు. ఈ విజయోత్సవ సంబరాలలో బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబర్ పోలెపాక వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు అనుమాండ్ల యాకూబ్ రెడ్డి, కాల్సాని ప్రభాకర్ రెడ్డి, వెంపటి సందీప్, ఒరుగంటి జంపయ్య, బొల్ల హరీష్, మామిడాల వీరన్న, మందుల బాబు తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పంచామృతాలతో నిష్ఠగా జలాధివాసం

గార్ల,మే5,ప్రభాతవార్త:

మండలకేంద్రంలోని పుట్టకోట శ్రీకోదండ రామచంద్రస్వామి దేవాలయం నందు ద్వారా పాలకులు, గరుడ అళ్వారులు, బలిపీఠ, శిఖర కలశాల ప్రతిష్ట, నవగ్రహ పునఃప్రతిష్ఠ కార్యక్రమంలో భాగంగా మంగళవారం మంగళవారం ఉదయం 8గంటలకు ఆలయ అర్చకులు కాండూరి లక్ష్మినారాయణ చార్యులు, వేద పండితులు చల్లా రామశాస్త్రీ బృందం వేదమంత్రోత్స రణాలు, సన్నాయి మేళతాళాల నడుమ జలాధివాసం నిర్వహించారు. ఉదయం 9గంటలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం 6గంటలకు పుష్పాదివాసం, పూలు పండ్లు, ధాన్యాలతో వేదపండితులు భక్తితో నిష్టగా ధాన్యాదివాసం నిర్వహించారు. ఈ నెల 6న నవగ్రహ పునఃప్రతిష్ఠ కార్యక్రమం, తదుపరి అన్నదాన కార్యక్రమం జరుగుతుందని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆలయ కమిటీ, అర్చకులు కోరారు. ఈ కార్యక్రమంలో తాళ్లూరి లక్ష్మీనర్సయ్య, నాగేశ్వరరావు, ఐలయ్య, అనిల్, బుచ్చయ్య, కోటేష్ తదితరులు పాల్గొన్నారు.



## కట్ట నిర్మాణంలో నాణ్యత పాటించాలి

### సిపిఎం మండల కార్యదర్శి సైదులు

నెల్లికుదురు మే 5 ప్రభాతవార్త :



చెరువు కట్ట పునర్నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఇసంపల్లి సైదులు ఇరిగేషన్ ఏఈ సుష్మ ను కోరారు మంగళవారం మండలంలోని మునగలవీడు గ్రామం లోని నడిమి చెరువు కట్ట మరమ్మతు పనులను ఏఈ పరిశీలించారు ఈ సందర్భంగా ఆమెతో మాట్లాడుతూ చెరువు కట్ట మరమ్మతు పనులలో భాగంగా కట్ట వెడల్పు చేయాలని చెరువు కింద చిన్న సన్నకారు రైతులు చాలామంది ఉన్నారని కట్టమీదుగా గ్రామానికి ఇలాంటి ఇబ్బందులు లేకుండా ఎడ్ల బండ్లు, ట్రాక్టర్ల ద్వారా ధాన్యం తరలించుకునే విధంగా మరమ్మతులు చేయాలని కోరారు ఈ సందర్భంగా ఆయన వెంట గ్రామస్తులు ఇసంపెల్లి వెంకన్న, రాములు, ముత్తయ్య, ఎల్లయ్య, నరసయ్య తదితరులున్నారు

## మున్నూరు కాపు గ్రామ కమిటీ ఎన్నిక

నరసింహుల పేట మే 5 ప్రభాతవార్త







మండల కేంద్రంలో మంగళవారం మున్నూరు కాపు గ్రామ కమిటీని ఎన్నుకున్నారు అధ్యక్షుడిగా వేల్పుల వెంకట్రామ్ నరసయ్య కార్యదర్శిగా కల్లెడ మధు కోశాధికారిగా నరసయ్య కార్యవర్గ సభ్యుడిగా ఆకుతోట రఘుపతి కర్ల నాగన్న పొన్నం శ్రీకాంత్ బండి రమేష్ గోపి చంద్రయ్య వెంకన్న ఎన్నుకున్నారు ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ తన ఎంపికకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞత తెలియజేస్తూ మున్నూరు కాపు సంఘం సమస్యల పరిష్కార సాధన కోసం నిరంతరం నూతన పాలకవర్గం కుల బంధువుల సహకారంతో సమస్యలు పరిష్కారం కోసం కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

## తెలంగాణ సైకాలజిస్ట్ అసోసియేషన్ “ఆవిర్భావ దినోత్సవ వేడుకలు“




**గీసుగొండ ప్రభాతవార్త.**

గీసుగొండ మండల సమాఖ్య కేంద్రంలో జిల్లా ఉపాధ్యక్షుడు బొజ్జ సురేష్ ఆధ్వర్యంలో టి పి ఏ ఆవిర్భావ వేడుకలు మహిళలందరి మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు పోగు అశోక్, జనరల్ సెక్రెటరీ డాక్టర్ శ్రీలత మాట్లాడుతూ సమాజంలో మానసిక రుగ్మతలనురూపుమాపడానికి తెలంగాణ సైకాలజిస్ట్ అసోసియేషన్ విశేషంగా కృషి చేస్తున్నదని, స్వచ్ఛందంగా పాఠశాలలు, కళాశాలలు, హాస్టల్స్ సందర్శించి వేల మంది విద్యార్థులకు ఉచిత శిక్షణ కార్యక్రమాలు నిర్వహించామని చెప్పారు. ఖిసంక్షోభ సమయాల్లోనే సంకల్పాలు పుడతాయనిఖి సమాజంలో మానసిక శాస్త్రం నిర్లక్ష్యానికి గురవుతున్న వేళ, సైకాలజిస్టుల గుర్తింపు ప్రశ్నార్థకమైన వేళ, ఒత్తిడిడిప్రెషన్లతో నిండిన సమాజానికి ఊపిరి పోయడానికి మే 5, 2017న హైదరాబాద్ నగరంలోని సత్యనారాయణ రెడ్డి భవన్ వేదికగా డా.మోతుకూరి రాంచందర్ నాయకత్వంలో అంకురించింది ఈ తెలంగాణ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ (టిపిఏ). నేడు తొమ్మిదేళ్ళ ప్రస్థానాన్ని ముగించుకుని, పదవ వసంతంలోకి అడుగుపెడుతూ, దశాబ్ది ఉత్సవాల ముంగిట గర్వంగా నిలబడింది. ఎక్కడైతే సైకాలజీ అందని ద్రాక్షగా మారిందో, ఎక్కడైతే నిర్లక్ష్యానికి గురైందో నేడు ప్రభుత్వం దృష్టిని ఆకర్షించే స్థాయికి చేరిందంటే అది టి.పి.ఏ కృషి. సమాజంలోని ప్రజల మానసిక ఆరోగ్య భద్రతే మా నినాదం అంటూ టి.పి.ఏ అంకితభావం, నిరంతర శ్రమ వల్లే నేడు తెలంగాణ గడ్డపై సంఘం ఒక బలమైన వృక్షంలా ఎదిగింది. రాబోయే దశాబ్దంలో ప్రతి పాఠశాలలో, ప్రతి కార్యాలయంలో, ప్రతి గ్రామంలో సైకాలజిస్టుల సేవలు అందుబాటులో ఉండాలని. మానసిక అనారోగ్యం అనే చీకటిని తరిమికొట్టాలని టి.పి.ఏ సంకల్పం అని అన్నారు. ఈ ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులతో పాటు ఉపాధ్యక్షుడు బొజ్జ సురేష్, సభ్యులు పవన్ కుమార్, గ్రామీణ పేదరిక నిర్మూలన మండల సమైక్య అధ్యక్షురాలు రాధిక, కార్యదర్శి శారద, కోశాధికారి శిల్ప, ఏపిఎం ఈశ్వరయ్య, సీసీలు సురేశ్, నర్సయ్య,శ్రీలత, అకౌంటెంట్ జయంతిక,ఆపరేటర్ నాగరాజు, వివిధ గ్రామాల వివో ప్రతినిధులు, వివో ఏలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే చేతుల మీదుగా నగదు పురస్కారం అందచేత

**మాడుగులపల్లి, మే 05 ప్రభాతవార్త**

సోమవారం నాడు స్థానిక ఎమ్మెల్యే రెడ్డి జన్మదినం సందర్భంగా, పదో తరగతి ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన మండలంలో ని, తోపుచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని పల్లె అలేఖ్య 600 మార్కులకు గాను, 573 మార్కులు సాధించి, నియోజకవర్గం లోనే ప్రధమ స్థానంలో నిలిచిన పెద్ద విద్యార్థినికి 17116 రూపాయల నగదు పురస్కారం తో పాటు, ప్రశంసా పత్రాన్ని అందచేసినట్లు, మండల విద్యాధికారిని,సీఎచ్ వెంకటమ్మ తెలిపారు.

## బాల్య వివాహాల అనర్థాలపై అవగాహన కలిగించాలి

**గూడూరు, మే 5, ప్రభాతవార్త**



బాల్యం లో వివాహం అనర్దాలకు మూలమని, దీనిపై ప్రజల్లో విస్తృత అవగాహన కలిగించాలని జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్ అన్నారు. మండలంలోని అయోధ్యపురం పి హెచ్ సి ప్రాంగణంలో మంగళవారం నిర్వహించిన ఆశ డే కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. చిన్నపిల్లల వివాహాలను నిషేధించడం ద్వారా బాల్య వివాహాల వల్ల వచ్చే శారీరక, భావోద్వేగ, మానసిక ఒత్తిడిలను నివారిస్తుందని అన్నారు. అనంతరం పిహెచ్సి పరిధిలోని సబ్ సెంటర్ల ద్వారా అందిస్తున్న వైద్య సేవలపై సమీక్షించారు. కార్యక్రమంలో హెచ్ ఈ ఓ పురుషోత్తమ్, ఎంపిహెచ్ఈఓలు, కేఎల్ఎన్ స్వామి, గోపిచంద్, పిహెచ్ఎన్ మేరి, సుపెర్వైజర్స్ ఫహీముద్దీన్, గణేశ్, హేమలత, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

**చిన్నగూడూరు,మే5,ప్రభాతవార్త:**

చిన్నగూడూరు మండలంలోని విస్సంపల్లి గ్రామానికి చెందిన గొర్రెల కాపరి మేపడానికి వెళ్తూ ప్రమాదవశాత్తు ఆకేరువాగులో పడి మృతిచెందిన ఆవుల విశ్వనాథం కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గొర్రెల,మేకల పెంపకందార్ల సంఘం జిల్లా అధ్యక్షుడు పయ్యావుల మల్లయ్య ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. గొర్రెలు, మేకలను మేపుతున్న వారు ప్రమాదవశాత్తు మరణిస్తున్నారని వారికి 10లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కొమ్ము రమేష్, లింగమూర్తి, లింగన్న తదితరులు ఉన్నారు.

## ఉచిత బాస్కెట్‌బాల్ శిభిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**గార్ల,మే5,ప్రభాతవార్త:**

గార్ల బాస్కెట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం వేసవిలో నిర్వహించే ఉచిత బాస్కెట్‌బాల్ శిక్షణ శిభిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సొసైటి మాజీ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్ కోరారు. మంగళవారం స్థానిక బాస్కెట్‌బాల్ మైదానంలో ఏఎస్సై వెంకటరెడ్డితో కలసి శిభిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యతో పాటు క్రీడలపై మక్కువ చూపాలని, ఆత్మ రక్షణ కోసం ఉచిత కరాటే ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, ఉప సర్పంచ్ జరీనాబేగం, రహీంఖాన్, ఉమేష్, శేఖర్, శంకర్, జయశంకర్, రాముగౌడ్, అజార్, రిజ్వాన్, నర్సింహారావు, మాస్టర్ ప్రశాంత్, నాగరాజు, ప్రశాంత్‌కుమార్, శ్రీను, శేఖర్, పవన్, సుమంత్, విద్యార్థులు పాల్గొన్నారు.

## పెద్ద పెండ్యాలలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం

**ధర్మసాగర్, మే 5 (ప్రభాతవార్త):**



హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం పెద్ద పెండ్యాల గ్రామంలో మంగళవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ బి. రాజు మాట్లాడుతూ యూరియా వాడకాన్ని తగ్గించి ప్రత్యామ్నాయంగా పచ్చిరొట్ట ఎరువులు ఉపయోగించడం ద్వారా నేల సారాన్ని పెంచుకోవచ్చని తెలిపారు. అలాగే వరిలో అధిక దిగుబడి ఇచ్చే కొత్త రకాలపై అవగాహన కల్పించారు. నల్లచవుడు భూముల్లో జీలుగా వినియోగించే విధానాల గురించి రైతులకు వివరించారు.డాక్టర్ ఎన్. రమ్య మాట్లాడుతూ సమగ్ర సస్యరక్షణ పద్ధతులు, యూరియా మరియు పురుగుమందుల వాడకం తగ్గింపు, వాటిని ఉపయోగించే సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## ఉచిత వేసవి క్రీడా శిక్షణ శిబిరం ప్రారంభం

**ధర్మసాగర్, మే 5 (ప్రభాతవార్త):**




హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం ఉచిత వేసవి క్రీడా శిక్షణ శిబిరం ఘనంగా ప్రారంభమైంది. జిల్లా యువజన క్రీడాభివృద్ధి అధికారి కే. ప్రశాంత్ ఈ శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో డివైఎస్ఓ మాట్లాడుతూ,ఆరోగ్యమే మహాభాగ్యం అని పేర్కొంటూ క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక వికాసానికి కూడా దోహదపడతాయని అన్నారు. గ్రామీణ ప్రాంతాల క్రీడాకారులను ప్రోత్సహించేందుకు వేసవి కాలాన్ని సద్వినియోగం చేసుకునేలా ఉదయం, సాయంత్రం వేళల్లో శిక్షణ అందించేందుకు డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో ఈ శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ధర్మసాగర్‌కు అథ్లెటిక్స్ మరియు హ్యాండ్‌బాల్ శిక్షణ శిబిరాలు మంజూరు చేయడం జరిగిందని, క్రీడాకారులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని మెరుగైన ప్రతిభ కనబరచాలని సూచించారు. క్రీడల అభివృద్ధికి అవసరమైన సదుపాయాల కోసం ప్రభుత్వం తరఫున తన వంతు సహాయం అందిస్తానని హామీ ఇచ్చారు.గ్రామ సర్పంచ్ మాచర్ల జ్యోతి ఏలియా మాట్లాడుతూ, వేసవి కాలాన్ని వృథా చేయకుండా క్రీడలపై దృష్టి పెట్టాలని యువతకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొమురమ్మ, డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ అధికారులు,కిజామి మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఫౌండర్ మాస్టర్ జి.ధనరాజ్,డాక్టర్అనిల్,శిక్షకులు ప్రఫుల్,కుమార్,భాను,వేణు,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

## కొనుగోలు కేంద్రం ప్రారంభించిన సర్పంచ్

**గూడూరు, మే 5, ప్రభాతవార్త**



మండలంలోని అప్పరాజుపల్లి గ్రామంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆ గ్రామ సర్పంచ్ అజ్మీర భరత్ నాయక్ మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నర్ర కుమార్, అమరేందర్ రెడ్డి, ఇస్లావత్ శ్రీను, చిలుకూరు వెంకన్న, పిట్టల వెంకన్న, బండి వీరయ్య, రాజు, మధు, పిఎసిఎస్ ఉద్యోగి రాజయ్య పాల్గొన్నారు.

# విద్యుత్ విధుల్లో భద్రతే ప్రథమ కర్తవ్యం

**ఘనంగా విద్యుత్ భద్రతా వారోత్సవాలు సేఫ్టీ కిట్ల పంపిణీ**

**వర్ధన్నపేట/మే 05 ప్రభాతవార్త**

విద్యుత్ రంగంలో పనిచేసే ప్రతి ఒక్కరికీ భద్రత అనేది ఒక ఎంపిక కాదు, అది బాధ్యతగా భావించాలి అని వరంగల్ ఆపరేషన్ సర్కిల్ ఎస్ఈ శ్రీ ఆనందం పిలుపునిచ్చారు. మంగళవారం వర్ధన్నపేటలోని లక్ష్మి గార్డెన్స్‌లో తెలంగాణ ఉత్తర విద్యుత్ పంపిణీ సంస్థ , రూరల్ వరంగల్ డివిజన్ ఆధ్వర్యంలో విద్యుత్ భద్రతా వారోత్సవాలు2026 కార్యక్రమం నిర్వహించబడింది..ముఖ్య అతిథిగా హాజరైన ఎస్ఈ ఆనందం మాట్లాడుతూ.. జీరో యాక్సిడెంట్ (సున్నా ప్రమాదాలు) లక్ష్యంగా ప్రతి ఉద్యోగి పనిచేయాలని సూచించారు. విద్యుత్ ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, క్షేత్రస్థాయిలో పాటించాల్సిన భద్రతా ప్రమాణాలపై సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. అనంతరం బ్రేక్‌డౌన్ గ్యాంగ్ సిబ్బందికి నూతన సేఫ్టీ పరికరాలను (ఖ్బ్వ ర్బ్బ) పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిబ్బందికి పలు కీలక అంశాలపై అవగాహన కల్పించారు షట్‌డౌన్ ప్రొసీజర్, లైన్లపై పనిచేసేటప్పుడు తీసుకోవాల్సిన సాంకేతిక జాగ్రత్తలు. శిశిని వినియోగం , వ్యక్తిగత రక్షణ పరికరాలను (ష్ఫ్బ్లు ష్ఫ్బ్లు స్న్బ్లు) తప్పనిసరిగా ధరించడం. ప్రథమ చికిత్స , అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాపాయం నుంచి తప్పించే మెళకువలపై అవగాహనలు కల్పించారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ ఇంజనీర్లు (దీని) రాంబాబు, దానయ్య, ఏడీఈలు (తిదీని) నటరాజ్, రవి, తిరుపతి పాల్గొన్నారు. వీరితో పాటు ఏఈలు, సబ్ ఇంజనీర్లు, వీ లీ సిబ్బంది, ఆర్టిసన్ స్టాఫ్ మరియు వర్ధన్నపేట, కాపులకనపర్తి, పర్వతగిరి సబ్ డివిజన్ల బ్రేక్‌డౌన్ గ్యాంగ్ సిబ్బంది పెద్ద సంఖ్యలో హాజరయ్యారు



## పీజీ నూతన పాఠ్య ప్రణాళికలను సమయానికి సిద్ధంచేయాలి

**ఎడ్యుకేషన్ కేయూ, మే 5 ప్రభాతవార్త :**



2026-27 విద్యా సంవత్సరానికి పీజీ నూతన పాఠ్య ప్రణాళికలను సమయానికి సిద్ధం చేయాలి" అని కాకతీయ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య కె. ప్రతాప్‌రెడ్డి అన్నారు. విశ్వవిద్యాలయ గణితశాస్త్ర విభాగ సెమినార్‌హాల్‌లో నిర్వహించిన సమావేశంలో వివిధ విభాగాల డీన్లు, విభాగాధిపతులు, పాఠ్య ప్రణాళిక అధ్యక్షులు, ప్రిన్సిపాళ్లతో కలిసి ఆయన ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం, క్యాంపస్ కాలేజీ ప్రిన్సిపాల్ ఆచార్య టి.మనోహర్ పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి సూచనల మేరకు పీజీ డిగ్రీ కోర్సుల్లో క్రెడిట్ విధానం అమల్లో ఉంటుందని వైస్ ఛాన్సలర్ తెలిపారు. పరీక్షావిధానంలో కూడా నూతన మార్పులు అమలు చేయనున్నట్లు చెప్పారు. సంబంధిత బోర్డ్‌ఆఫ్ స్టడీస్ అనుమతి మే 20లోపు తీసుకుని విశ్వవిద్యాలయానికి సమర్పించాలని సూచించారు. నూతన సిలబస్‌లో కృత్రిమ మేధస్సు, క్వాంటం టెక్నాలజీ, ఇండియన్ నాలెడ్జ్ సిస్టమ్ వంటి అంశాలను చేర్చడంతో పాటు విద్యార్థుల్లో నైపుణ్యాభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన పేర్కొన్నారు. విశ్వవిద్యాలయ గణితశాస్త్ర విభాగ సెమినార్‌హాల్‌లో నిర్వహించిన సమావేశంలో వివిధ విభాగాల డీన్లు, విభాగాధిపతులు, పాఠ్య ప్రణాళిక అధ్యక్షులు, ప్రిన్సిపాళ్లతో కలిసి ఆయన ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం, క్యాంపస్ కాలేజీ ప్రిన్సిపాల్ ఆచార్య టి.మనోహర్ పాల్గొన్నారు.

## అంకితభావంతో ఉన్నత స్థానాలు సాధించవచ్చు

**ఎడ్యుకేషన్ కేయూ, మే 5 ప్రభాతవార్త :**




కృషి, పట్టుదల, అంకితభావంతో ఉన్నత స్థానాలు సాదించవచ్చు" అని వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్‌రెడ్డి అన్నారు. కాకతీయ విశ్వవిద్యాలయ ఇంజినీరింగ్ టెక్నాలజీ కళాశాల (కో ఎడ్యుకేషన్ )విద్యార్థుల ప్రతిభను గౌరవిస్తూ "స్టూడెంట్స్ ఎక్సలెన్స్ అచీవ్‌మెంట్స్ అవార్డు వేడుక"ను కళాశాల సెమినార్‌హాల్‌లో ప్రిన్సిపాల్ ఆచార్య ఎన్.రమణ సారథ్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అన్ని విభాగాల టాపర్ విద్యార్థులను అభినందించిన వారు, భవిష్యత్తులో మరింత ఉన్నత లక్ష్యాలను సాధించాలని విద్యార్థులను ప్రోత్సహించారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధికోసం ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ, ఇంటర్న్‌షిప్ ప్రోగ్రామ్‌లు, ట్రైనింగ్ ప్లేస్‌మెంట్‌సెల్, అకాడెమిక్ ఎక్సలెన్స్ సెల్స్‌వంటి విభాగాల ద్వారా కళాశాల నిరంతరం కృషి చేస్తోందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ సందర్భంగా డా.కె.సుమలత, డా.చి.రాధిక, డా.వి.మహేందర్, డా.ఎం.డి. అసీం ఇక్బాల్, డా.ఎన్. సత్యశివ ప్రసాద్, సూపరింటెండెంట్ కె.ప్రభాకర్‌లను సన్మానించారు.

## కంప్యూటర్ సైన్స్ విభాగంలో వీరుకు డాక్టరేట్

**ఎడ్యుకేషన్ కేయూ, మే 5 ప్రభాతవార్త :**



కాకతీయ యూనివర్సిటీ కంప్యూటర్‌సైన్స్ విభాగం పరిశోధకుడు వీరు మాలోత్‌కు యూనివర్సిటీ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య కట్ల రాజేందర్ డాక్టరేట్ ప్రకటించారు. డాక్టర్ వీరు " రోబర్స్ట్ సెక్యూరిటీ అండ్ నావల్ సర్వీసెస్ లెవెల్ ఫీచర్స్ ఎన్హాన్స్ మెంట్ ఫర్ క్లౌడ్ కంప్యూటింగ్ ఎన్విరాన్మెంట్ " అనే పరిశోధన గ్రంథాన్ని కంప్యూటర్ సైన్స్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ డి.రమేష్ పర్యవేక్షణలో పూర్తి చేశారు. వరంగల్ జిల్లా నెక్కొండ మండలం బొల్లికొండ గ్రామానికి చెందిన డాక్టర్ మాలోత్ వీరు కు అధ్యాపకులు పరిశోధకులు విద్యార్థులు కుటుంబ సభ్యులు అభినందనలు తెలిపారు.

# భద్రకాళి ట్యాంక్ బండ్ ప్రారంభం

### మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,కొండా సురేఖ చేతుల మీదుగా ప్రారంభోత్సవం కార్యక్రమం

### పాల్గొన్న ఎమ్మెల్యేలు, వరంగల్, హనుమకొండ జిల్లాల కలెక్టర్లు,నగర మేయర్

**వరంగల్ సిటి మే5 ప్రభాతవార్త**



నగరంలో రూ. 84.20 కోట్ల స్మార్ట్ సిటీ నిధులతో నిర్మించిన వరంగల్ భద్రకాళి ట్యాంక్ బండ్ ను,అలాగే రాణి రుద్రమ ఐరన్ విగ్రహాన్ని రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్, సమాచార శాఖ మంత్రి జిల్లా ఇన్చార్జి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,రాష్ట్ర పర్యావరణ,అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ సంయుక్తంగా ప్రారంభించారు. ఒకపక్క భద్రకాళి దే వా ల య ం , వి శా ల మై న చెరువు,పద్మాక్షి , సిద్దేశ్వరుల కొండలు ఇవన్నీ భద్రకాళి బండ్ పర్యాటకానికి వన్నెతెచ్చేలా ఉన్నాయి.నగర ప్రజలు కుటుంబాలతో కలిసి అనంధించడానికి ఇవన్నీ దోహద పడుతాయని అన్నారు.నగరానికి మణిహారంలా ఉన్న భద్రకాళి బండ్ ప్రజలకు అందుబాటులోకి తీసుక రావడం ఆనందంగా ఉందని మంత్రులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి,వర్థన్నపేట ఎమ్మెల్యే కె. ఆర్. నాగరాజు,నగర మేయర్ గుండు సుధారాణి, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, హనుమకొండ కలెక్టర్, ఇంచార్జ్ మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో పాటు స్థానిక 11,28,30 డివిజన్ల కార్పొరేటర్లు విజయలక్ష్మి ్మ, కంది కల్పన,కోమల సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి తుప్పరి వికాస్ .. 50,116ల విరాళం" అందజేత

**గీసుగొండ ప్రభాతవార్త**



.అల్లం స్వప్న బాలకిషోర్ రెడ్డి ఆదేశానుసారం" కీర్తిశేషులు గీసుగొండ మాజీ జడ్పిటిసి తుప్పరి సూర్యనారాయణ " కుమారులు తుప్పరి వికాస్ రూ.50,116/ విరాళాన్ని అల్లం స్వప్న బాల కిషోర్ రెడ్డి,అల్లం మర్రెడ్డి చేతుల మీదుగా రాంపూర్ గ్రామ సర్పంచ్ రడం భరత్, చైర్మన్ తాబేటీ వెంకటేశ్వర్లు గారికి అందజేశారు...ఈ కార్యక్రమంలో మనుగొండ సర్పంచ్ పేర్ల శ్రవణ్, గీసుకొండ మాజీ సొసైటీ చైర్మన్ రడం శ్రీధర్, మాదాసి రాంబాబు, మనుగొండ మాజీ సర్పంచ్ చాపర్తి కనకయ్య, గాడిదల బొంద్యాలు, యాగోని రజనీకాంత్, పేర్ల రవి, ఓదెల సురేష్, బుసాని సాంబయ్య, కందికొండ రాజు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు... గ్రామస్తులు ఆలయ నిర్మాణానికి సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## అకాల వర్షానికి ద్వంసమైన పంటలకు నష్టపరిహారం చెల్లించాలి

**గార్ల,మే5,ప్రభాతవార్త:**

గాలి,దుమారం, అకాల వర్షంతో ఐకేపీ కేంద్రాలలో తడిసిన దాన్యం, మరోవైపు పంట చేతికొచ్చిన వరి, నిమ్మతోట, బొప్పాయి, ఎండుమిర్చి, మామిడి, సపోటా చెట్లు కాయలు రాలి చెట్లు పూర్తిగా ద్వంసం అయ్యాయి. మరోవైపు పూరిగుడిసెలు, రేకుల ఇళ్ల పైకప్పు ఎగిరిపోయాయి. విద్యుత్ స్థంభాలు, ప్రహరి గోడలు కూలిపోయాయి. నష్టపోయిన వారికి తక్షణ సాయంగా 50వేలు అందించాలని న్యూడెమోక్రసి మండల కార్యదర్శి జి.సక్రు కోరారు. మంగళవారం తహశీల్దారుకు సంబందిత వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశానికి వెన్నెముక అంటున్న పాలకులు వ్యవసాయ రంగానికి తొడ్పాటు అందించడంలో పూర్తిగా విపలమైయ్యారన్నారు. కౌలు రైతులు అప్పులు చేసి తోటలు సాగుచేస్తున్నారని వారి ఆశలు నీరుగారుతున్నాయని వారికి నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాలోతు మానియా, రాందాస్, సర్వయ్య, కొండలరావు, మోహన్, నర్సయ్య, కోటయ్య, హరిచంద్ తదితరులు పాల్గొన్నారు.



## ఆయిల్ పామ్ సాగుతో రైతులకు సువర్ణ భవిష్యత్తు రైతులకు అవగాహన సదస్సు

**వర్ధన్నపేట/మే 05 ప్రభాత వార్త**



తక్కువ శ్రమ, ఎక్కువ లాభాలతో కూడిన ఆయిల్ పామ్ సాగుతో రైతుల జీవితాల్లో వెలుగులు నిండుతాయని వర్ధన్నపేట మున్సిపల్ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి అన్నారు. వరంగల్ జిల్లా వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని ఏ.బి.ఎస్ ఫంక్షన్ హాల్‌లో ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఆయిల్ పామ్ సాగుపై నియోజకవర్గ స్థాయి అవగాహన , శిక్షణ సదస్సు మంగళవారం నిర్వహించారు.

**దీర్ఘకాలిక ఆదాయమే లక్ష ్యం**

ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా రెవెన్యూ అధికారి విజయలక్ష్మి ్మ మాట్లాడుతూ సంప్రదాయ పంటల కంటే ఆయిల్ పామ్ ద్వారా రైతులకు స్థిరమైన, దీర్ఘకాలిక ఆదాయం లభిస్తుందని తెలిపారు. ప్రభుత్వం ఈ సాగును ప్రోత్సహించడానికి భారీగా సబ్సిడీలు, సాంకేతిక సహకారం అందిస్తోందని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

**రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం**

మున్సిపల్ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి మాట్లాడుతూ.. నియోజకవర్గ రైతులు ఆర్థికంగా ఎదగాలన్నదే ప్రభుత్వ సంకల్పమని, అందుకే లాభదాయకమైన ఉద్యాన పంటలను రైతులు సాగు చెయ్యాలని రానున్న రోజుల్లో ఉద్యానవన పంటలే రైతులను ఆర్థిక బలాన్ని చేకూర్చుతాయని అన్నారు. వ్యవసాయ శాఖ ఏడీ నరసింగం మాట్లాడుతూ భూసారాన్ని కాపాడుకుంటూ లాభాలు పొందాలంటే పంట మార్పిడి అనివార్యమని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి విజయ్ కుమార్, ఉద్యాన విస్తరణ అధికారి రాజర్షి, ఆయిల్ పామ్ కంపెనీ ప్రతినిధులు కళ్యాణ్, ప్రణయ్, శివమణి, జీవన్, ప్రణయ్, కౌన్సిలర్ బెజ్జం పాపరావు , గ్రోమోర్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## నీటి ఎద్దడిని పరిష్కరించిన సర్పంచ్ భద్రునాయక్

**గార్ల,మే5,ప్రభాతవార్త:**



మండలంలోని చిన్నకిష్టాపురం పంచాయతీ సర్వన్ తండాలో విద్యుత్ మోటారు చెడిపోవడం వలన తండవాసులు గత మూడు రోజులుగా ఇబ్బందులు పడుతుండగా సత్వరమే స్పందించి నూతన విద్యుత్ మోటారును ఏర్పాటు చేసి గ్రామస్థుల దాహర్తిని తీర్చినట్లు సర్పంచ్ గుగులోతు భద్రునాయక్ తెలిపారు. ఈ సమయంలోనే పైప్‌లైన్ లీకేజి కావడంతో తక్షణమే ఎంపిడబ్ల్యూ చేయూతతో మండుటెండలో లీకేజి మరామత్తులను పూర్తిచేయించామన్నారు. లీకేజీని పూర్తిచేసిన ఎంపిడబ్ల్యూ సర్వన్, వీరన్న, వెంకన్న, సోమ్లుతో పాటు గ్రామస్థులు భూక్య సేన, రమేష్, సేట వారికి తొడ్పాటు అందించినందున సర్పంచ్ అభినందించారు.